## పోలీస్ శాఖ కీర్తి ప్రతిష్ట లకు భంగం కలిగించొద్దు

వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా




6 లో


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com





ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

శనివారం | 21 | డిసెంబర్ | 2024 | పేజీలు : 18




# పెట్రేగిపోతున్న మెడికల్ మాఫియా

సగం దందా కౌంటర్ పైనే...

లక్షణాలు బట్టి రోగులకు మందులు

లైసెన్సు సర్టిఫికెట్ ఒకరిది...

నడిపించేది మరొకరు.!

లీజు, లేదంటే అమ్మకానికి,

ఫార్మా సర్టిఫికెట్లు

గల్లీ కో షాపు...

యదేచ్చగా

మెడికల్ దందా

-అడ్డగోలుగా వైద్యారోగ్యశాఖ అనుమతులు

అబార్షన్లకు అడ్డాలుగా ప్రైవేటు ఆసుపత్రులు

వ్యాధి నిర్ధారణ పరీక్షల పేరుతో దోపిడీ

రోగుల వీక్ పాయింట్ ఆసుపత్రుల క్యాష్ పాయింట్

ఆర్ఎంపిలకు ప్రైవేటు ఆసుపత్రుల బంపర్ ఆఫర్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 20,మేజర్ న్యూస్ (సూర్య): సృష్టికర్త బ్రహ్మ అయితే మనుషులు రోగాల బారిన పడినప్పుడు తమను రక్షించమంటూ కనిపించే ప్రత్యక్ష దైవం వైద్యులేనని నమ్మి ప్రాణాలు నిలబెట్టమని ప్రాధేయపడితే దాన్ని ఆసరాగా చేసుకుని అందినకాడికి లాక్కుని జలగలు రక్తాన్ని తాగినట్లు రోగుల నుండి పైసలను ముక్కుపిండి వసూలు చేస్తున్నారు. మానవత్వ విలువలను వదిలి తమ ఆర్థిక స్వార్థంతో మహబూబాబాద్ జిల్లా లో మెడికల్ మాఫియా రోజు రోజు కి పెట్రేగి పోతుంది. నాసిరకం మందు గోళీలతో ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నాయి. అటు ప్రైవేటు ఆసుపత్రులలో మెడికల్ దందా యాధేచ్చగా సాగుతుంది ఇటు వైద్య ఆరోగ్యాశాఖ,ఇటు ఔషద, నియంత్రణ శాఖ నిమ్మకు నీరెత్తినట్లుగా మిగతా 2లో..

## ఉమ్మడి వరంగల్ జిల్లాలో 3 కొత్త మున్సిపాలిటీలు


మున్సిపాలిటీగా మారిన కేసముద్రం, స్టేషన్ ఘన్ పూర్, మద్దూరు

అసెంబ్లీ లో ప్రకటించిన మంత్రి శ్రీధర్ బాబు



2 లో

## సూర్య ఎఫెక్ట్ అవినీతి కి పాల్పడిన ఏఈఓ సస్పెండ్


రైతుభీమా సొత్తు స్వాహా!

ఇచ్చిన చెక్ బౌన్స్ కావడంతో

పోలీసులను ఆశ్రయించిన బాధితురాలు

2 లో

## కోతుల దాడిలో గాయపడిన మహిళ

7 లో




## ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

కుట్రల కాంగ్రెస్ కొత్త నాటకాలు మెదలెట్టింది

ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచే

కేటీఆర్ అరెస్ట్ అంటూ అసత్య ప్రచారాలు

మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్

6 లో

## ఏపిజివి బ్యాంక్ టిజి బ్యాంక్‌లో విలీనం

ఖాతా నెంబర్ మారదు

టిజిబి మొబైల్ బ్యాంకింగ్ అప్లికేషన్‌ను ఇన్ స్టాల్ చేసుకోవాలి

ఈనెల 28 నుండి 31 వరకు బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకింగ్ సేవలు అందుబాటులో ఉండవు

ఏపి జివిబి చైర్మన్ కె. ప్రతాప్ రెడ్డి

6 లో



# పెట్రేగిపోతున్న

# మెడికల్ మాఫియా




### -ప్రతిదానికి ఓ రేటు...వారి రూటే సెపరేటు

### -పీడీ కంపెనీల పేరుతో ఇష్టా రీతిగా ఎంఆర్‌పిల ముద్రణ



మొదటి పేజీ తరువాయి..

కళ్లున్న కభోదిలా మారి చోద్యం చూస్తుంది. పిడి కంపెనీల పేరుతో ఎం ఆర్ పి ధరలను తామే నిర్ణయించుకుని రోగుల వీక్ పాయింట్,మెడికల్ల్ షాపుల క్యాష పాయింట్ అయ్యింది. జిల్లా వ్యాప్తంగా మారుమూల గూడాల్లో, తండాల్లో కిరాణా షాపుల్లో కూడా మందు గోళీల వ్యాపారం దర్జాగా సాగుతోంది. మండల పట్టణ కేంద్రాల్లో మందుల చీటీ లేకుండానే మెడికల్ షాపు యాజమాన్యలే వైద్యులుగా అవతారమెత్తి రోగులకు అమ్మచూపుతు న్నారు. మోతాదుకు మించి రోగనిరోధక మందులను ఎటువంటి చీటి లేకుండా విక్రయిస్తున్నారు. ఇదంతా ఒకవైపు ఔషద నియంత్రణ శాఖ పర్యవేక్షణ కొరవడి మెడికల్ షాపుల్లో ఫార్మా సెర్తిపికెట్లు ఒకరివి, షాపు మరొకరు నడిపుతూ నకిలీ కంపెనీలతో, పిడి మందులతో ప్రైవేట్ ఆసుపత్రులు, మెడికల్ షాపు యాజమాన్యం మిలాఖత్ అయ్యి రోగుల రక్తం పిండేస్తున్నారు. ఇంతజరుగుతున్న ఔషద నియంత్రణ శాఖ మామూళ్ల మత్తులో తూలుతూ వైద్య ఆరోగ్య శాఖ చోద్యం చూడడం విడ్డూరంగా మారింది. విచ్చలవిడిగా మెడికల్ షాపులకు అనుమతులి వ్వడంతో అడ్డగోలుగా కౌంటర్ పైనే విక్రయాలు జరుగుతున్నాయి. ఆర్ ఎం పి ల చేతిలో ప్రాణాలు హరి. సెటిల్మెంట్లతో సరి...ఔషధాల వినియోగలకు లేని పరిమితులు.ఆర్ ఎం పి లే వారదులు దానికి ఓ రేటు. దీనికి సెపరేటు. ఆర్ ఎం పి ల రూటే సెపరేటు. గ్రామీణ వైద్య శిభీరాలపై వైద్యారోగ్యాశాఖ వరుస దాడులుచేయగా ఆర్ ఎం పి లు రూటు మార్చారు. లింగనిర్ధారణ పరీక్షలు,బ్రూణ హత్య ఉదంతాలు అంతా ఆర్ ఎంపీ కనుసన్నాల్లోనే కోకొల్లలు జరుగుతున్నాయి.పాపంలో ఆర్ ఎం పి లే పాత్రదారులు సూత్రాదారులు గా ఉన్నారు.ప్రైవేటు ఆసుపత్రులకు ఆ సారదులుగా వారధులుగా ఆర్ ఎం పి లు కొనసాగుతున్నారు.రోగులకు రోగం ఒకటతే రోగానిర్ధారణ పరీక్షలు చేస్తూ విచ్చలవిడిగా చేస్తూ వేలకు వేలు దోచుకుంటున్నాయి. ఆసుపత్రులు అత్యవసర సేవవిభాగాల్లోఐసీయూ వెంటిలేటర్ వంటి పలు విధాలుగా బంది పోట్లమాదిరిగా పేషెంట్లను దోచు కుంటున్నపరిస్థితి నెలకొంది ఇంతటి దోపిడి బహిర్గతం గా అడ్డుఅదుపులే కుండా సాగుతున్న సంబంధిత అధికారుల పర్యవేక్షణ కొరవడి కొట్టొచ్చినట్లు కనపడుతుంది. పసికందులను కడుపులోనే చిదిమేస్తున్న పట్టించుకునే నాథుడే లేకుండా పోవడం తో ఆర్ ఎం పి ల పరస్పర సహకారంతో ప్రైవేట్ ఆసుపత్రులు అభార్శన్లకు నిలయాలుగా మారాయి. గుట్టుగా స్కానింగ్ సెంటర్లలో ప్రైవేటు ఆసుపత్రులు లింగనిర్ధారణ పరీక్షలు చేసి ఆడశిశువు అని తేలగానే చిదిమేస్తున్నారు. పల్లెలు, గూడెంలు, తండాల్లో ప్రజలకు చిన్న చిన్న జబ్బులు చేసినా స్థానిక ప్రైవేట్ వైద్యులే చికిత్స చేసి తక్కువ ఖర్చుతో స్థానిక ఆర్ఎంపీ, పీఎంపీలకు వైద్యం చేస్తే నయం అయ్యే వాటికీ కూడా రిఫర్లు చేస్తూ ప్రైవేట్ ఆసుపత్రుల ఆఫర్లుకమీషన్ల కోసం కొందరు అనైతిక పద్ధతులలో స్థాయికి మించిన వైద్యంతో సామాన్యులకు చిక్కులు తెచ్చిపెడుతూ గ్రామీణ ప్రాంతాల్లో జ్వరం వచ్చినా చిన్నచిన్న జబ్బులు చేసినా స్థానిక గ్రామీణ వైద్యులే చికిత్స చేసి తక్కువ ఖర్చుతో ప్రాణాలను కాపాడేవారు. అందుకే వారిని ప్రజలు దేవుడితో సమానంగా భావించేవారు. కానీ రానురాను ఆ పరిస్థితి ఇప్పుడు భిన్నంగా మారింది.పల్లెలు, మారుమూల గ్రామాలే కాకుండా పట్టణ ప్రాంతాల్లోని కొన్ని కాలనీలు,వీధులే లక్ష్యంగా చేసుకుని ప్రచార ఆర్భాటలపై దృష్టి సారించిన ఆ వ్యవస్థ మాఫియాలా మారిపోతోంది.క్షేత్రస్థాయిలో ఆర్ఎంపీ, పీఎంపీలే లక్ష్యంగా చేసుకుని ఆఫర్లతో ఆకట్టుకుని వారిని ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. ఆఫర్ల మైకంలో ప్రైవేటు ఆసుపత్రుల ఎరలోపడిన కొందరు ఆర్ఎంపీ, పీఎంపీలు అడ్డదారులు తొక్కుతూ అనైతిక వ్యవహారాలకు పాల్పడుతున్నారు. ఫలితంగా సామాన్యప్రజలు ఆరోగ్యంతో పాటు ఆర్థికంగా కూడాచితికిపోతున్నారు.మరోవైపు మార్కెటింగ్ మాయ మారు మూల పల్లెలకు విస్తరించడం తో బడా కార్పొరేట్ ఆసుపత్రులకు తీసిపోకుండా ప్రైవేటు ఆసుపత్రులు తమకంటూ ప్రత్యేకంగా మార్కెటింగ్ వ్యవస్థను ఏర్పాటు చేసుకుంటు న్నాయి.వివిధ జబ్బులతో బాధపడేవారిని మా అంటే మా వద్దకు రిఫర్ చేయాలంటూ జిల్లా కేంద్రంతోపాటు పక్కజిల్లాల ఆసుపత్రుల మధ్య పోటీతత్వం పెరిగి చిన్న, పెద్ద, కొత్త, పాత తేడా లేకుండా రోగస్తులను రిఫర్ చేసిన ఆర్ఎంపీ, పీఎంపీలకు ఆకర్షణీయమైన ఆఫర్లు, ప్యాకేజీలను ప్రైవేట్ ఆసుపత్రులు ప్రకటిస్తున్నాయి. ముఖ్యంగా మహబూబాబాద్, ఖమ్మం, వరంగల్ లలో ఉన్న పలు ప్రైవేట్ ఆసుపత్రులు బంపర్ ఆఫర్ల వరాలు ఆర్ ఎం పి పాలిట అక్షయ పాత్రలుగా మారాయి.ఈ బంపర్ ఆఫర్లు ప్యాకేజీలు నానా రకాలుగా ఏర్పాటు చేస్తున్నారు.తాము చెప్పిన ఆసుపత్రులకే వెళ్ళాలి లేదంటే అత్యవసర పరిస్థితుల్లో మేము చూడము అని బ్లాక్ మెయిల్ చేస్తున్నారనే విషయాన్ని రోగులు వెలిబుచ్చుతున్నారు.

ఆర్ఎంపీ, పీఎంపీలు పంపిన వారు ఆసుపత్రి లలో ఇన్పేషెంట్గా చేరితే ఆ రోగికి చెల్లించే ఫీజులో 50శాతం, వివిధ టెస్టులకు సంబంధించి వేసే బిల్లుల్లో మరో 50 శాతం వరకు చెల్లిస్తున్నట్లు సమాచారం.నూతనంగాఏర్పటైన ఆసుపత్రులయితే నిలదొక్కుకునేందుకు ఔట్పేషంట్ విభాగంలోనూ ఆకర్షనీయమైన ఆఫర్లు అందిస్తున్నాయి. ఒక నిర్ణీత సమయంలో లక్ష్యానికి మించి రోగులను రిఫర్ చేసినట్లయితే విహారయాత్రలకు ప్యాకేజిలను కూడా ఆఫర్ చేస్తున్నారు. సామర్థ్యానికి మించి నిబంధనల ప్రకారం ఆర్ఎంపీలు వారి వైద్య శిభిరాల్లో ప్రథమ చికిత్స వరకే పరిమితులవ్వాలి.వైద్య వృత్తిలో అర్హత కలిగి గుర్తింపు పొందిన వైద్యులు సూచించిన విధంగా సెలెన్పెట్టడం, మందులు ఇవ్వడం, ఇంజెక్షన్ వేయడం వంటి సేవలు చేయవచ్చుకాని నేరుగా పరీక్షించడం, రోగ నిర్ధారణ చేయడం మందులు ఇవ్వడం చేయకూడదు. కానీ ఇటువంటి నిబంధన గ్రామీణ వైద్యులు ఎవరు పాటించటంలేదు.తక్షణ వైద్యసేవలు అందించే వారిగా ఆర్ఎంపీ, పీఎంపీలు ప్రజల మనస్సును గెలిచుకుంటున్న వీరు తమ శక్తి సామర్థ్యానికి మించి వైద్యసేవలు అందిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు.గ్రామీణ ప్రాంతాల్లోనే కాకుండా మున్సిపాలిటీలు, జిల్లా కేంద్రాల్లో గల ప్రధాన కాలనీలలో ఈ తరహా ఘటనలు అధికంగా చోటు చేసుకుంటున్నాయి.విచ్చలవిడిగా మొతాదుకు మించి ఔషదాలు చికిత్సలో వినియోగిస్తూ శరీర ప్రతిస్పందనలు తదితర అంశాలపై అవగాహన లేకుండానే ఆర్ఎంపీ, పీఎంపీలు వైద్యసేవలు అందిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన లేకుండా గర్భవిచ్ఛిత్తి మాత్రలు అందించడంతో తీవ్ర రక్తస్రావం జరిగి అనేక మంది అనారోగ్యం భారిన పడుతుండగా మరికొందరు ప్రాణాలు గాలిలో కలిసిన సంఘటనలు కోకొల్లలు జరిగాయి. ఇలాంటి ఘటనలు అడపాదడప జిల్లాలో పలు గ్రామీణ ప్రాంతాల్లో మరిన్ని వెలుగుచూస్తున్నా వైద్య ఆరోగ్య శాఖ చోద్యం చూస్తుందానందంలో అతిశయోక్తి లేదు. అవాంఛనీయ ఘటనలు జరిగినప్పుడు రోగుల ప్రాణాలు హరీమన్నా గ్రామ స్థాయిలో వాటిని సెటిల్మెంట్తో సరి చేస్తూ విషయం బయటకు రాకుండాజాగ్రత్తపడుతున్నారు.

#### అధికారులు కమీషన్లకు కక్కుర్తి

ఒకవైపు, ప్రైవేట్ ఆసుపత్రుల మార్కెటింగ్ విభాగాలు అందిస్తున్న ఆఫర్లతో ఆర్ఎంపీ, పీఎంపీలు నైతికంగా దిగజారిపోతున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. గట్టిగా నిలదీస్తే వైద్యసేవల కోసం వారి వద్దకు వచ్చే వారిని అవసరం లేకున్నా ప్రైవేట్ ఆసుపత్రులకు రిఫర్ చేస్తున్నారనే రిజిస్టర్ వైద్యుల వాదనలు బలంగా వినిపిస్తున్నాయి.ఎక్కువ మొత్తంలో కమీషన్లు రాబట్టేందుకు అవసరం లేకపోయినా వివిధ పరీక్షలు, అధిక మందులు రాయాలంటూ ఆర్ఎంపీలు, వైద్యులపై ఒత్తిడి తెస్తున్నట్లు తెలుస్తోంది. తాము చెప్పినట్లు అధికంగా టెస్టులు మందులు రాయకపోతే మరో ఆసుపత్రికి రిఫర్ చేస్తామని శాసించే స్థాయికి ఆర్ఎంపీలు, పీఎంపీలు చేరారని పలు ప్రైవేట్ ఆసుపత్రుల నిర్వాహకులు సైతం వెళ్ళగక్కుతున్నారు.పాయిజన్ కేసులు ,ఆరోగ్యశ్రీ సంబందించిన కేసులు అయినా సరే లక్షలు రాబట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు.

## కోతుల దాడిలో గాయపడిన మహిళ



కొత్తగూడ, డిసెంబర్ 20 (మేజర్ న్యూస్ ( సూర్య): కొత్తగూడ నర్సంపేట ప్రధాన రహదారిపై కోతుల దాడిలో మహిళ తీవ్రంగాగాయపడింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ వాసులు ద్విచక్ర వాహనం పై వరంగల్ వైపు ప్రయాణం చేస్తుండగా కొత్తగూడ గాదెవాగు సమీపంలో కోతుల గుంపు బైక్ పై దాడి చేశాయి. ఒక్కసారిగా బైక్ బ్రేక్ వేయడంతో బైక్ పై వెనుక ఉన్న మద్దెల నాగమణి అనే మహిళా వెనుక వైపు కింద పడగ తలకి బలంగా గాయం కాగా తీవ్ర రక్తం స్రవమైంది. వెంటనే 108 సిబ్బందికి సమాచారం అందగా వారు వాహనంలో నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించి ప్రధమ చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం ఎంజిఎం ఆసుపత్రి కి తరలించి వైద్యం అందిస్తున్నారు. గత కొద్దీ కాలంగా గ్రామాలలో కోతుల బెడదా ఎక్కువ అయిందని కోతులు అడవిని వదిలి నివాసాలలోకి వచ్చి ఆహారం కోసం మనషుల పై దాడులు చేస్తున్నాయని అధికారులు కోతుల నివారణ కోసం చర్యలు తీసుకోవాలని పలువురుఅభిప్రాయపడుతున్నారు.

## సూర్య ఎఫెక్ట్
## అవినీతి కి పాల్పడిన ఏఈఓ సస్పెండ్

కురవి డిసెంబర్ 20,మేజర్ న్యూస్ (సూర్య ): అవినీతికి పాల్పడిన కురవి మండలం గుండ్రాతిమడుగు క్లస్టర్ ఏ ఈ ఓ కళ్యాణ్ పై సస్పెన్షన్ వేటు పడింది. సూర్య లో ప్రచురితమైన రైతు భీమా సొత్తు స్వాహా -ఉన్నతధికారులు విచారణ చెబేట్టాలన్న కథనం తో రంగంలోకి అధికారులు దిగారు. వివరాల్లోకి వెళితే గుండ్రాంతి మడుగు గ్రామానికి చెందిన మరణించిన ముగ్గురు రైతుల భీమా సొమ్ము 15లక్షల రూపాయలు కాజేశాడనే ఆరోపణలతో బాధితులు పిర్యాదు చేయగా ఉన్నతా ధికారులు విచారణ చేబట్టారు. విచారణ లో ఆరోపణలు వాస్తవమని తేలడంతో వ్యవసాయ శాఖ కమిషనర్ గోపి కళ్యాణ్ ను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులను జారీ చేశారు.

## ఉమ్మడి వరంగల్ జిల్లాలో
## 3 కొత్త మున్సిపాలిటీలు

### మున్సిపాలిటీగా మారిన కేసముద్రం, స్టేషన్ ఘన్ పూర్, మద్దూరు

### అసెంబ్లీ లో ప్రకటించిన మంత్రి శ్రీధర్ బాబు



సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్ , డిసెంబర్ 20: ఉమ్మడి వరంగల్ జిల్లాలో మూడు కొత్త మున్సిపాలిటీలు ఏర్పాటు చేస్తునట్లు మున్సిపల్ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అసెంబ్లీ లో ప్రకటించారు. ఉమ్మడి జిల్లాలో 3 గ్రామ పంచాయతీ లను మున్సిపాలిటీగా మారుస్తున్నట్లు చెప్పారు. అందులోఉమ్మడి జిల్లాలోని కేసముద్రం, స్టేషన్ ఘన్ పూర్, , మద్దూరు లను త్వరలోనే మున్సిపాలిటీగా చేస్తామన్నారు. దీంతో ఆయా ప్రాంతాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## సర్వే ప్రక్రియను తనిఖీ చేసిన జిల్లా అడిషనల్ కలెక్టర్



గీసుగొండ డిసెంబర్20 మేజర్ న్యూస్ (సూర్య) : ఇందిరమ్మ ఇళ్ల సర్వే చేస్తున్న గ్రామ పంచాయతీ కార్యదర్శులను అడిషనల్ సంధ్యారాణి ఆకస్మికంగా తనిఖీ చేశారు.మండలంలోని మరియాపురం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లకు దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారు ఇంటికి వెళ్లి సర్వే ప్రక్రియను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నీర్ణిత సమయంలో సర్వేను పూర్తి చేయాలని, లబ్ధిదారుల వివరాలను ఆప్ లో అప్ లోడ్ చేయడంతో పాటు,రిజస్టరులో రాసుకోవాలని కార్యదర్శికి సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఎండీ రియాజుద్దీన్, ఎంపీడీఒ కృష్ణవేణి,ఎంపిఓ ఆడెపు ప్రభాకర్, గిర్ధవార్ సాంబయ్య పాల్గొన్నారు.

## బీజేపీ మంత్రి అమిత్ షా పై చేర్య తీసుకోవాలి

### విద్యార్థి నిరుద్యోగ జే ఏ సి జిల్లా చైర్మెన్ పంతం విజయేందర్



దంతాలపల్లి డిసెంబర్20 (సూర్య మేజర్ న్యూస్): భాద్యతాయుతమైన హోం మంత్రి పదవిలో ఉన్న అమిత్ షా పార్లమెంట్‌లో మాట్లాడుతూ అంబేడ్కర్ పేరును ప్రస్తావించడం ఫ్యాషన్ అయిపోయిందని, ఆయన పేరుకు బదులు దేవున్ని తలిస్తే స్వర్గానికైనా వెళతారని అనడం అత్యంత హేయమైన చర్య అని విద్యార్థి నిరుద్యోగ జేఏసీ మహబూబాద్ జిల్లా ఛైర్మెన్ పంతం విజయేందర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ, నవభారత నిర్మాత డా. బాబాసాహెబ్ అంబేద్కర్ తన కుటుంబం,వ్యక్తిగత జీవితాన్ని సైతం ధార పోసి ఈ దేశానికి రాజ్యాంగాన్ని అందిస్తే ఆ రాజ్యాంగం ద్వారా ఓటు హక్కు ,పదవిని పొంది ఇప్పుడు ఆయన పేరును ప్రస్తావించడాన్ని శంకించడం సిగ్గుచేటని, ఇటువంటి వెన్నుపోటుదారులకు ఇండియాలో ఉండే నైతిక అర్హతే లేదని, ఇలా అంబెద్కర్ ను ఒక వర్గానికే పరిమితం చేయడానికి చూస్తున్న కుహనా మేధావులు ఆ మహానీయుని గురించి పూర్తిగా చదవాలని పేర్కొంటూ తాను తక్షణమే క్షమాపణ చెప్పి, తన పదవికి రాజీనామా చేసి ఈ దేశాన్ని వదిలి తాను భావిస్తున్నట్లు స్వర్గానికే వెళ్లాలని అన్నారు.

## సర్వే ప్రక్రియను తనిఖీ చేసిన జిల్లా అడిషనల్ కలెక్టర్



గీసుగొండ డిసెంబర్20 మేజర్ న్యూస్ (సూర్య): ఇందిరమ్మ ఇళ్ల సర్వే చేస్తున్న గ్రామ పంచాయతీ కార్యదర్శులను అడిషనల్ సంధ్యారాణి ఆకస్మికంగా తనిఖీ చేశారు.మండలంలోని మరియాపురం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లకు దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారు ఇంటికి వెళ్లి సర్వే ప్రక్రియను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నీర్ణిత సమయంలో సర్వేను పూర్తి చేయాలని, లబ్ధిదారుల వివరాలను ఆప్ లో అప్ లోడ్ చేయడంతో పాటు,రిజస్టరులో రాసుకోవాలని కార్యదర్శికి సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఎండీ రియాజుద్దీన్, ఎంపీడీఒ కృష్ణవేణి,ఎంపిఓ ఆడెపు ప్రభాకర్, గిర్ధవార్ సాంబయ్య పాల్గొన్నారు.

# బోనాలు పోతరాజుల ఆకృతుల్లో నిరసన

### కొనసాగుతున్న సమగ్ర శిక్షా ఉద్యోగుల సమ్మె

భూపాలపల్లి టౌన్ డిసెంబర్ 20 మేజర్ న్యూస్ సూర్య: ఉద్యోగాలను క్రమ బద్ధీక రించాలని విద్యాశాఖ సమగ్ర శిక్షా విభాగం కాంట్రాక్ట్ ఉపాధ్యాయులు, ఉద్యోగులు కలెక్టరేట్ ఎదుట చేస్తున్న సమ్మె శుక్రవారం 11వ రోజుకు చేరుకుంది. పోత పోతరాజుల వేషాదరణ, బోనాలతో సమగ్ర శిక్ష ఉద్యోగులు భారీ ర్యాలీ నిర్వహించారు. చిట్యాల, టేకుమట్లకు చెందిన కుమార్, భాస్కర్ పోతరాజుల వేషదారనలు ఆకట్టుకున్నాయి, స్పెషల్ ఆఫీసర్లు చల్ల సునీత, నాగపురి స్వప్న, చంద్రకళ, కనక లక్ష్మి నెత్తిన బోనాలు ఎత్తుకొని భూపాలపల్లి రోడ్డు మైసమ్మ ఆలయం వద్దకు సమగ్ర శిక్ష ఉద్యోగులతో ర్యాలీగా వెళ్లారు. ఎన్నికల ముందుముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. అంతకు ముందు రాష్ట్ర అసోసియేట్





అధ్యక్షులు రేగుల సహదేవ్, కంకల రాజయ్య, క్రాంతికుమార్, జానకి రామ్ హాజరై మాట్లాడుతూ... గత 18 సంవత్సరాలుగా సేవలందిస్తున్న తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. 2023లో వరంగల్ లో చేపట్టిన రాష్ట్రవ్యాప్త ఆందోళనకు అప్పటి కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు రేవంత్ రెడ్డి సంఘీభావం ప్రకటించారని గుర్తుచేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రెగ్యులర్ చేస్తామని మాటిచ్చారని తెలిపారు. ఏడాది పూర్తయినా సీఎం పట్టించుకోకవడం దారుణమన్నారు. ప్రభుత్వం స్పందించి అసెంబ్లీ సమావేశాల్లో 19,600 మంది సమగ్ర శిక్ష ఉద్యోగులకు భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ విరమణ చేసేవారికి రూ.20 లక్షలు ఇవ్వాలని డిమాండ్. అధ్యక్ష, కార్యదర్శి ఎం.డీ చాంద్ పాషా, తోకల వేణు, మహిళా అధ్యక్షురాలు చల్ల సునీత, ఎస్ వో మనోరమ, మహేందర్, సుదర్శన్, చంద్రకళ, తిరుపతి,రాజు, నరేష్, శ్రీనివాస్,అసిఫ్ సభ్యులు పాల్గొన్నారు.

# సమయపాలన పాటిస్తూ నాణ్యమైన ఆహారాన్ని అందించాలి

చిట్యాల, డిసెంబర్ 20 మేజ ర్ న్యూస్: అంగన్ వాడి కేంద్రాలలో టీచర్స్ ఆయాలు సమయ పాలన పాటిస్తూ నాణ్యమైన ఆహారాన్ని అందించాలని ఐసిడిఎస్ సిడిపిఓ మల్లీశ్వరి అన్నారు. శుక్రవారం మండలంలోని జూకల్ గ్రామంలోని రైతు వేదికలో శుక్రవారం చిట్యాల, టేకుమట్ల, మొగుళ్లపల్లి మండలాలకు చెందిన అంగన్ వాడీ టీచర్స్ కు పోషణ్ ట్రాకర్ యాప్ పై శిక్షణ తరగతులు నిర్వహించారు. శిక్షణ కార్యక్రమానికి సీడీపీఓ మల్లీశ్వరి హాజరై మాట్లాడుతూ అంగన్ వాడి కేంద్రాలలో సమయ పాలన పాటించాలని, యూనిఫామ్ ధరించి, మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం తగిన పరిమాణంలో అందించాల న్నారు. రికారడ్స్ నమోదు చేసుకుం టూ






ప్రీ స్కూల్ కార్యక్రమాలు సెల బస్ ప్రకారం నిర్వహించాలన్నారు. గర్భిణీ, బాలింతలకు తగిన జాగ్ర త్తలు సలహాలు ఇచ్చి అందరితో సా నుకూలంగా వ్యవహారించాలని సూ చించారు. శిక్షణ తరగతులను పోషణ ట్రాకర్ రవీందర్ మాట్లాడుతూ ప్రతి రోజు మొబైల్ లో నిర్వహించే 7 అంశాలు పిల్లల తల్లులు హాజరు, బరువులు, గృహ సందర్శన, సామ్, మామ్ పిల్లల వివరాలు, పోషక ఆహారం అందించే విధానాలను నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్స్ జయప్రద, సరోజన, రజిత మూడు మండలాల అంగన్ వాడీ టీచర్స్ పాల్గొన్నారు.

# అమిత్ షా మాటలు ఖండిస్తూ దిష్టిబొమ్మ దగ్ధం

వెంకటాపురం నూగూరు డిసెంబర్ 20 సూర్య మేజర్ న్యూస్ : వెంకటాపురం మండల కేంద్రంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం అమిత్ షా దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సయ్యద్ హుస్సేన్ మాట్లాడుతూ పార్లమెంటులో జరిగిన చర్చలో భాగంగా అమిత్ షా డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలు బీజేపీ కేంద్ర ప్రభుత్వం సమర్ధించుకుంటుంది. అమిత్ షాని తక్షణమే కేంద్ర మంత్రి పదవి నుండి ఉపసంహరించాలి, లేదంటే ఈ నిరసనను మరింత ఉధృతం చేస్తాం అంటూ అమిత్ షా దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.అంబేద్కర్ విగ్రహానికి పాల తో శుద్ధి చేశారు. ఈ కార్యక్ర మంలో, పిఎసిఎస్ చైర్మన్ చిడెం మోహన్ రావు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చిడెం శివ, కాంగ్రెస్ నాయకులు బాల సాని వేణు, శ్రీరాముల రమేష్ ,కాల్వ సుందర్రావు, మంచాల భూషణం, ఎస్.సి.సెల్ నేత శ్రీ ని వాస్, రామకృష్ణ, పల్నాటి ప్రకాష్, మాజీ ఎంపిటిసి రవి, సాధన పెళ్లి చిట్టిబాబు, శ్రీను, పలువురు



కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## మానసిక వికలాంగులను ఆదరించడం

# మహోన్నతమైన విషయం

### హనుమకొండ జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ సత్యశారద దేవి



హన్మకొండ ప్రతినిధి, డిసెంబర్ 20, మేజర్ న్యూస్ సూర్య: మానసిక వికలాంగులను చేరదీసి వారిని ఆదరించడం వారి అభ్యున్నతికి తోడ్పాటునందించడం మహోన్నతమైన విషయమని హనుమకొండ జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ సత్యశారద దేవి పేర్కొన్నారు. శుక్రవారం హనుమకొండ పట్టణం బాలసముద్రంలో రామోజీ ఫౌండేషన్ వారు రూ.70 లక్షలతో నిర్మించిన మళ్లికాంబ సంస్థ నిర్వహిస్తున్న మళ్లికాంబ మనో వికాస కేంద్రంను జిల్లా కలెక్టర్ సత్యశారద దేవి పూర్వపు ఉమ్మడి వరంగల్ జిల్లా కలెక్టర్, విశ్రాంత ఐ.ఏ.ఎస్ అధికారి ప్రభాకర్రెడ్డి, పద్మాజ రెడ్డి దంపతులతో కలిసి సందర్శించి మల్లికాంబ మనో వికాస కేంద్రంలో నిర్విహించిన ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ సత్యశారద దేవి మాట్లాడుతూ మల్లికాంబ సంస్థ మానసిక దివ్యాంగులను ఆదరించి వారికి కావలసిన సదుపాయాలను దాతల సహకారంతో అందించడం అభినందనీయమని తెలిపారు. వారికి భవిష్యత్తులో మరింత సాంకేతికతతో బదిరులైన చిన్నారులకు శిక్షణను అందించాలన్నారు. తాను ఈ కార్యక్రమంలో పాల్గొనడం మంచి అవకాశంగా భావిస్తున్నానన్నారు. విశ్రాంత ఐఏఎస్ అధికారి ప్రభాకరెడ్డి మాట్లాడుతూ తాను 2001 సంవత్సరంలో వరంగల్లు జిల్లా కలెక్టర్గా పనిచేసిన కాలంలో సంస్థ వ్యవస్థాపకురాలు బండా రామలీల నలుగురు పిల్లలను తీసుకువచ్చి మాకు స్థావరం కావాలని అడగడంతో పరిశీలించి ప్రభుత్వ అనుమతితో స్థలంను కేటాయించడం జరిగిందని అప్పటి నుండి సంస్థ వారు క్రమశిక్షణతో నడుపుతూ నేడు 220 మంది విద్యార్థిని, విద్యార్థులకు సేవలు అందించడం హర్షించదగ్గ విషయమన్నారు. నిర్వహణను చూసి అకాల వర్షాలతో కూలిపోయిన భవన స్థానంలో రామోజి ఫౌండేషన్ వారు రూ.70 లక్షలతో భవనం నిర్మించి ఇవ్వడం వారి సేవా దృక్పదానికి నిదర్శనం అని తెలిపారు. కార్యక్రమంలో విశ్రాంత ఆచార్య పాండురంగారావు, జె.డి.సాంబశివరావు, జిల్లా సంక్షేమ అధికారి జయంతి, రెడ్క్రాస్ సొసైటీ రాష్ట్ర పాలకమండలి సభ్యులు ఈ.వి.శ్రీనివాసరావు, మల్లికాంబ సంస్థ నిర్వాహకులు కె.పద్మజా ప్రభాకర్రెడ్డి, బండా రామలీల, ప్రొఫెసర్ పద్మ, కోవడం కళ్యాణ్, బండా సదానందం, యాదగిరి, హనుమకొండ, వరంగల్ జిల్లా సిడబ్లూసి, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# చిన్న కాళేశ్వరం నిర్మాణ పనుల పరిశీలన

### హెడ్ రెగ్యులేటర్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



కార్యక్రమంలో కాటారం సబ్ కలెక్టర్ మయంక్ సింగ్, ఇరిగేషన్ ఈఈ యాదగిరి,తహసీల్దార్ కృష్ణ, డీఈలు సూర్యప్రకాశ్, ఉపేందర్, మెగా డిజిఎం వైవీ రావు,తదితరులు పాల్గొన్నారు.

మహదేవపూర్ డిసెంబర్ 20 మేజర్ న్యూస్ సూర్య:చిన్న కాళేశ్వరం నిర్మాణ పనులను పరిశీలించి,పంప్ హౌస్ హెడ్ రెగ్యులేటర్ నిర్మాణ పనులను మార్చి వరకు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు.శుక్రవారం మహదేవ్ పూర్ మండలం బీరసాగర్ వద్ద చిన్న కాళేశ్వరం వద్ద గోదావరి నుండి 250 మీటర్లు వరకు నీటిని తరలించడానికి చేపట్టినపంప్ హౌస్ హెడ్ రెగ్యులేటర్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ మార్చి మాసంలో డ్రై రన్ నిర్వహించాల్సి ఉందని పనులల్లో వేగం పెంచాలని మెగా ఇంజినీరింగ్ అధికారు లను ఆదేశించారు. హెడ్ రెగ్యులేటర్ నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేయాలని, అలాగే పంప్ హౌస్ లో విద్యుత్ సంబంధిత పనులను రానున్న మార్చి మాసం నాటికి పూర్తి చేసి డ్రై రన్ నిర్వహణకు సిద్ధం చేయాలని ఆదేశించారు. మోటర్లు, పంప్ హౌస్ మరమ్మత్తు పనులు పరిశీలించిన జిల్లా కలెక్టర్ పనుల్లో నాణ్యత పాటించాలని స్పష్టం చేశారు. జాప్యానికి తావులేకుండా నిర్ణీత సమయంలో పనులు పూర్తి చేయాలని, పనలు ప్రగతిపై ఎప్పటి కపుడు నివేదికలు అందచేయాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు.ఈ





## ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రక్రియను

# పక్కాగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**18వ డివిజన్ లేబర్ కాలనీలో ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పరిశీలించిన కలెక్టర్**

**ఒక్క దరఖాస్తును వదలకుండా సర్వే చేయాలి**

**ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు తప్పులు లేకుండా వివరాలు సేకరించాలి**

వరంగల్ ప్రతినిధి డిసెంబర్20 మేజర్ న్యూస్(సూర్య): ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రక్రియను పక్కాగా నిర్వహించాలని, లబ్ధిదారుల వివరాలను మొబైల్ యాప్లో నమోదు చేయడంలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా చూసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సూచించారు. ప్రజాపాలనలో ఇందిరమ్మ ఇంటి కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల వివరాలను సర్వేయర్లు క్షేత్రస్థాయిలో పరిశీలించి మొబైల్ యాప్లో నమోదు చేస్తున్నారు.శుక్రవారం వరంగల్ పట్టణంలోని 18వ డివిజన్ లేబర్ కాలనీ ప్రాంతంలో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వేను కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ సర్వే సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఒక్క దరఖాస్తూను వదలకుండా సర్వే చేయాలని ఆదేశించారు.సర్వేపై దరఖా స్తుదారులకు ముందస్తు సమాచారం అందించాలని, ప్రజలు సైతం అవసరమైన డాక్యు మెంట్లను సిద్ధం చేసుకొని సర్వే కోసం వచ్చే ఎన్యూమరేటర్లతో సహకరించాలని సూచించారు. ఒక్కో దరఖాస్తుదారుడి వివరాలు నమోదుకు ఎంత సమయం పడుతోంది.రోజుకు ఎన్ని కుటుంబాల వివరాలు నమోదు చేస్తున్నారు.సర్వే సందర్భంగా క్షేత్రస్థాయిలో ఏమైన ఇబ్బందులు ఉన్నాయా అని అధికారులను అడిగి తెలుసుకున్నారు.ప్రతిరోజు నిర్దేశించుకున్న లక్ష్యం మేరకు ఎన్యుమరేటర్లు ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తు సర్వే పూర్తి చేయాలని తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాలను పాటించాలని, తప్పిదాలకు తావులేకుండా వివరాలు సేకరించాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులు సర్వే పారదర్శకంగా జరిగేలా సహకరించాలని కలెక్టర్ కోరారు. ఈ తనిఖీలలో కలెక్టర్ వెంట కార్పొరేటర్ వస్కుల బాబు,జిల్లా పరిషత్ సీఈఓ రామిరెడ్డి, జిడబ్ల్యూ ఎంసీ కాశిబుగ్గ సర్కిల్ రెవిన్యూ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రక్రియను

# వేగవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

రఘునాథ్ పల్లి, డిసెంబర్ 20 , మేజర్ న్యూస్ సూర్య: ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సర్వేయర్ లను ఆదేశించారు. శుక్రవారం రఘునాథపల్లి మండల కేంద్రంలో నిర్వహిస్తోన్న ఇందిరమ్మ ఇళ్ల సర్వే తీరును జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఒక్కో దరఖాస్తుదారుడి వివరాలను నమోదు చేసేందుకు ఎంత సమయం పడుతోంది, రోజుకు సగటున ఎన్ని కుటుంబాల వివరాలు నమోదు చేస్తున్నారు ఇప్పటివరకు ఎంతమంది వివరాలను సేకరించారు, ఆన్లైన్ లో ఎన్ని కుటుంబాల వివరాలను నమోదు చేశారని, సర్వేయర్ లను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలను తప్పనిసరిగా అనుసరించాలని, సర్వే పూర్తయ్యాక ప్రతి ఇంటి నంబర్ లను రాసుకోవాలని, తద్వారా సర్వేయర్ లు తికమక పడకుండా ఆయా ఇళ్లలో సర్వే పూర్తయినట్లు తెలుస్తుందన్నారు. అర్హత కలిగిన కుటుంబాలకు ప్రభుత్వ పరంగా లబ్ధి చేకూర్చేందుకు దరఖాస్తు చేసుకున్న వారి సమగ్ర వివరాలను సేకరించి, తప్పులకు ఆస్కారం ఇవ్వకుండా ఆన్లైన్ నమోదులో అవసరమైన అన్ని జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అనంతరం అదే మండలంలోని ఖిలాషాపూర్ గ్రామ పంచాయతీలో కొనసాగుతున్న సర్వే సరళిని పర్యవేక్షించారు. దరఖాస్తుదారుల ఇళ్లను సందర్శించి, ఎంత మంది ఇంట్లో ఉంటారు,ఇది సొంత ఇళ్లేనా, ఇక్కడే కొత్త ఇల్లు కట్టుకుంటారా, లేదంటే వేరే ఎక్కడైనా ఏమైనా నివేశన స్థలం ఉందా, ఎన్ని గజాలు ఉంది అని తదితర అంశాలపై క్లుప్తంగా వివరాలను సేకరించి సర్వేయర్ లతో యాప్ లో నమోదు



చేయించారు. దరఖాస్తుదారుల ఇంటి చిత్రాలను స్పష్టంగా తీసి, అప్లోడ్ చేయాలని, స్థలం, ఇంటికి సంబంధించిన అన్ని ధ్రువపత్రాలను క్షుణ్ణంగా పరిశీలించాలని, వివరాల నమోదులో ఎటువంటి నిర్లక్ష్యం తగదని తెలిపారు. సర్వే ప్రక్రియలో వేగం పెంచి త్వరగా పూర్తిచేయాలని సూచించారు. కలెక్టర్ వెంట తహసీల్దార్ హసీమ్, ఎంపిడిఓ శ్రీనివాస్ తో పాటు సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.







## కాళేశ్వరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



మహాదేవపూర్ డిసెంబర్ 20 మేజర్ న్యూస్ సూర్య: మహాదేవపూర్ మండలంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ శుక్రవారం పర్యటించారు. కాళేశ్వరంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి సిబ్బందితో మాట్లాడారు. ఓపి రిజిస్టర్ పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకు న్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ఇన్ పేషెంట్ వార్డు, డ్రగ్ స్టోర్ లను పరిశీలించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పైకప్పు లికేజి అవుతుందని, మరమ్మత్తులు చేపించాలని సిబ్బంది జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురాగా వెంటనే సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. సిబ్బంది సమయ పాలన పాటిస్తూ నిత్యం అందుబాటులో ఉండాలని ఆదేశించారు. అనంతరం మహాదేవ పూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన బాలి కల ఆశ్రమ పాఠశాలను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఆశ్రమ పాఠశాల లోని వంటగది, స్టోర్ రూమ్, డైనింగ్ రూమ్ లను తనిఖీ చేశారు. నూతన డైట్ మెనూ పరిశీలించి మెనూ ప్రకారం అల్పాహారం, భోజనం అందిస్తున్నారా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల పక్కన గల ఖాళీ స్థలాన్ని పరిశీలించి ఎంపీడీవోను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, తహసిల్దార్ కృష్ణ, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, డాక్టర్ సుస్మిత ,పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సరిత తదితరులు పాల్గొన్నారు.

## టస్సార్ పట్టు పరిశ్రమ అభివృద్ధికి చర్యలు చేపట్టాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



భూపాలపల్లి సూర్య ప్రతినిధి డిసెంబర్ 20 మేజర్ న్యూస్ సూర్య: టస్సార్ పట్టు పరిశ్రమ అభివృద్ధికి చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు.శుక్రవారం ఐడిఓసి కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్లో సెరికల్చర్ అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో కొనసాగుతున్న టస్సార్ పట్టు పరిశ్రమ అభివృద్ధికి చర్యలు చేపట్టాలని తెలిపారు. టస్సార్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలుపై నివేదిక అందించాలని ఆదేశించారు. టస్సార్ పట్టుకు మార్కెట్ లో మంచి డిమాండ్ ఉన్నప్పటికీ అనుకున్న మేరకు మార్కెటింగ్ జరగడం లేదని అన్నారు. మార్కెటింగ్ పెంచడానికి తీసుకోవాల్సిన చర్యలపై సమగ్ర కార్యాచరణ ప్రణాళికలు రూపొందించా లని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు టస్సార్ చేనేత వస్త్ర కార్మికులకు ఇచ్చే రాయితీలను అందే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.టస్సార్ పట్టు కాయలు ఎండబెట్టేందుకు కావాల్సిన ఫ్లాట్ ఫారాల నిర్మాణానికి కావలసిన పాలనా పరమైన అనుమతులకు నివేదిక ఇవ్వాలని తెలిపారు. మహిళా స్వయం సహాయక మహిళా బృందాలకు టస్సార్ పట్టు దారం తీసేందుకు అవసరమైన మెళకువల కోసం శిక్షణా అందించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. మహిళలకు దారం తీయడానికి కావల్సిన అధునాతన మిషన్లను అందించి ఆర్థికాభివృద్ధికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్ర మం లో సెరికల్చర్ జాయింట్ డైరెక్టర్ అనసూయ, హార్టికల్చర్ అధికారి సునీల్, సూపరిండెంట్ రాజు, టెక్నికల్ సిబ్బంది పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువతకు టెక్నికల్, నాన్ టెక్నికల్ కోర్సుల్లో శిక్షణ

### ఈ నెల చివరిలో స్కిల్ సెంటర్ ప్రారంభం

### జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్




ములుగు, సూర్యప్రతినిధి డిసెంబర్ 20 (మేజర్ న్యూస్ సూర్య): ములుగు జిల్లాలోని యువత ఉద్యోగాలు సాధించడానికి కావాల్సిన నైపుణ్యాలను పెంచుకోవడానికి తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ నాలెడ్జ్ సంస్థ (టాస్క్) ద్వారా ఈ నెల చివర్లో శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. టాస్క్ (తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ నాలెడ్జి) అనేది పరిశ్రమలకు నాణ్యమైన మానవ వన రులు, సేవలను, ప్రభుత్వం అకాడమీల మధ్య సమన్వయాన్ని తీసుకురా వడానికి తెలంగాణ ప్రభుత్వం రూపొందించిన లాభాపేక్ష లేని సంస్థ అని అన్నారు. రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహి ళా, శిశు సంక్షేమశాఖ మంత్రి దనసరి సీతక్క ప్రత్యేక చొరవతో యువత ఉద్యోగాల సాధించడానకి కావాల్సిన నైపుణ్యాలను పెంచుకోవడానికి అవసరమైన స్కిల్ సెంటర్ ను డిసెంబర్ లో ప్రారంభించడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంత నిరుద్యోగ యువతకు దిగ్గజ సంస్థలో ఉద్యోగవకాశాలు కల్పించడానికి అవసరమైన నైపుణ్యాలు ఆంగ్లంలో మాట్లాడటం, ఇంటర్వ్యూలకు హాజరయ్యే వారికి ఆత్మ విశ్వాసం, వ్యక్తిగత సామర్థ్యాలు పెంచడం, బృందాలు నడిపించగల నైపుణ్యాలను టాస్క్ శిక్షణా కేంద్రల



ద్వారా నిరుద్యోగ యువతకు టెక్నికల్, నాన్ టెక్నికల్ కోర్సు శిక్షణ ఇవవనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఇట్టి శిక్షణ తరగతులకు డిగ్రీ, పీజీ, డిప్లొమా, ఎంబీఏ, ఎంసీఏ, బీటెక్ వంటి కోర్సులు చదివి 18 నుంచి 35 ఏళ్ల లోపున్న అభ్యర్థులు, ఆసక్తి కలిగినవారు తమ విద్యార్హత ధ్రువపత్రాలతో ఈ నెల 23 సాయంత్రం 5 గంటలోపు జిల్లా ఉపాధి కల్పన అధికారి కార్యాలయం లో దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ కోరారు. అభ్యర్థులు వివరాలకు 8886220324, 9440348961 నెంబర్లను పనిదినాల్లో ఉదయం 10.30 నుంచి సాయంత్రం 5గంటల్లోగా సంప్రదించాలని కలెక్టర్ కోరారు.

# ఇందిరమ్మ ఇండ్ల మొబైల్ యాప్ సర్వేను పూర్తి చేయాలి

## జిల్లా ఇన్చార్జి కలెక్టర్ సత్య శారద దేవి

ఆత్మకూరు, డిసెంబర్ 20, మేజర్ న్యూస్ సూర్య: ఈ నెలాఖరు లోగా ఇందిరమ్మ ఇండ్ల మొబైల్ యాప్ సర్వేను పూర్తి చేయాలని ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ సత్య శారద దేవి అధికారులకు ఆదేశించారు. శుక్రవారం ఆత్మకూరు మండలం అక్కంపేట గ్రామాలలో నిర్వహిస్తున్న సర్వేను కలెక్టర్ సత్య శారద క్షేత్రస్థాయిలో పరిశీలించారు. భూమి ఉండి గృహ నిర్మాణం కోసం సమగ్ర సర్వే ద్వారా దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులను ఎంపిక చేసే ప్రక్రియలో భాగంగా సర్వే నిర్వహిస్తున్న ప్రత్యేక బృందాల పనితీరును, లబ్ధిదారుల వివరాలను పొందుపరచు తీరును సిబ్బందిని కలెక్టర్ అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ సత్య శారద దేవి మాట్లాడుతూ అర్హులైన లబ్ధిదారులు గృహ నిర్మాణానికి అవసరమైన స్థలంతో పాటు రేషన్





కార్డు, ఆధార్ కార్డును పరిశీలించాలని కలెక్టర్ సిబ్బందికి సూచించారు. రేషన్ కార్డు లో తప్పనిసరిగా లబ్ధిదారుల పేరును ఉండేలా చూడాలని తెలిపారు. అదేవిధంగా సర్వేలో పూర్తిగా సేకరించిన లబ్ధిదారుల వివరాలను యాప్ ద్వారా నమోదు చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల సర్వే త్వరితగతిన పూర్తయ్యేలా తగిన ప్రణాళికలు రూపొందించాలని సర్వే అధికారులను ఆదేశించారు. నమోదు ప్రక్రియలో ఏమైనా ఇబ్బందులు తలెత్తితే వెంటనే పై అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఈ సందర్భంగా వరంగల్, హనుమకొండ జిల్లాల 2 బిహెచ్కెనోడల్ అధికారు లు రాజేందర్, జి రామ్ రెడ్డి , తహసిల్దార్ జగన్మోహన్ రెడ్డి , మండల అభివృద్ధి అధికారి శ్రీనివాస్, ఆర్ ఐ సునీల్, ఆర్ ఓ శ్రీనివాస్, సర్వే సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## పోలీస్ శాఖ కీర్తి ప్రతిష్ట లకు భంగం కలిగించొద్దు

### వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

వరంగల్ క్రైమ్, డిసెంబర్ 20, మేజర్ న్యూస్ సూర్య: పోలీస్ శాఖ కీర్తి ప్రతిష్ట లకు భంగం కలిగించే రీతిలో స్టేషన్ అధికారులు వ్యహరించవద్దని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. వార్షిక తనిఖీల్లో భాగంగా శుక్రవారం చిల్పూర్ పోలీస్ స్టేషన్ ను వరంగల్ పోలీస్ కమిషనర్ తనిఖీ చేశారు. శుక్రవారం ఉదయం పోలీస్ స్టేషన్ కు చేరుకున్న పోలీస్ కమిషనర్ కు పోలీస్ అధికారులు మొక్కలను అందజేసి స్వాగతం పలకగా సాయుధ పోలీసుల గౌరవ వందనం చేశారు. ముందుగా పోలీస్ కమిషనర్ స్టేషన్ పరిసరాలను పరిశీలించిన అనంతరం సిబ్బందికి పోలీస్ శాఖ మంజూరు చేసిన కిట్ ఆర్టికల్స్ ను పోలీస్ కమిషనర్ తనిఖీ చేశారు. తనిఖీల్లో భాగంగా పోలీస్ కమిషనర్ స్టేషన్ రిసెప్షన్ సిబ్బంది పనితీరును పరిశీలించడంతో పాటు వచ్చిన ఫిర్యాదులపై ఎలాంటి చర్యలు తీసుకోవడం జరిగిందని పోలీస్ కమిషనర్ అధికారులను అడిగి తెలుసు కున్నారు. అలాగే పెండింగ్ కేసులు, నిందితుల అరెస్ట్, రౌడీ షీటర్ల వివరాలు, రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకుంటున్న చర్యలు కోర్ట్ లో పెండింగ్ లో వున్న కేసులు, వాటికి సంబందించిన దర్యాప్తు వివరాలను పోలీస్ కమిషనర్ స్టేషన్ సబ్ ఇన్స్ స్పెక్టరు ను అడిగి తెలుసు కున్నారు. స్టేషన్ లో నిర్వహిస్తున్న పలు రకాల రికార్డులను పోలీస్ కమిషనర్ పరిశీంచారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రధాన రోడ్డు మార్గంలో రోడ్డు ప్రమాదాల నివారణ కై రోడ్డు ప్రమాదాలు అధికంగా జరిగే ప్రాంతాల్లో హెచ్చరిక సైన్ బోర్డులను ఏర్పాటు చేయాలని, ట్రాన్స్ఫారమ్స్ దొంగతనాల నిర్వరణకై ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. పోలీస్ స్టేషన్ కు అధికారులు, సిబ్బంది మర్యాద పూర్వకంగా ప్రవర్తించాలని, సమస్యతో పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులకు సమస్య పరిష్కారం అవుతుందనే నమ్మకాన్ని వారిలో కలిగించాలని తెలిపారు. ఫిర్యాదు వచ్చి వెంటనే స్పందించాలని, ప్రజలకు పోలీసులపై ఉన్న నమ్మకానికి తగ్గట్లుగానే పోలీసులు నీజాయితీ తో పనిచేయాలని పోలీస్ కమిషనర్ తెలిపారు. చివరగా పోలీస్ కమిషనర్ చేతులమీదుగా పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కను నాటారు. తనిఖీల్లో ఎఎస్పీ మానాన్ భట్, ఘన్పూర్ ఏసీపీ భీం శర్మ , సర్కిల్ ఇన్స్ స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఎస్.ఐ నవీన్ కుమార్ తో పాటు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం




హన్మకొండ ప్రతినిధి, డిసెంబర్ 20, మేజర్ న్యూస్ సూర్య:కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం, ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని మాజీ ప్రభుత్వ చీఫ్, బిఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. శుక్రవారం బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచే కేటీఆర్ అరెస్ట్ అంటూ అసత్య ప్రచారాలు చేస్తుందని పేర్కొన్నారు. కుట్రల కాంగ్రెస్ కొత్త నాటకం మొదలెట్టిందని విమర్శించారు. సమర్థవంతమైన నాయకుడిపై బురద చల్లే ప్రయత్నం తప్ప మరొకటి లేదన్నారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతున్నందుకే కాంగ్రెస్ తమ నాయకుడు కేటీఆర్ పై కేసు నమోదు చేసిందని తెలిపారు. ఫార్ములా ఈ రేస్ నిర్వహణలో అవినీతికి తావే లేదని నిర్వహణ సంస్థకు సరైన, సక్రమ పద్ధతిలో డబ్బు లు చెల్లిస్తే అక్రమమం ఎలా అవుతుందని ప్రశ్నించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచే గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై కాళేశ్వరం స్కాం అని, విద్యుత్ స్కాం అని, ఫోన్ ట్యాపింగ్ ఇలా ప్రతీ నెలా ఏదో ఒక అసత్య ఆరోపణలు చేస్తూ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు.అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ 1 సంవత్సర కాలంలో 420 హామీలు, 6 గ్యారెంటీలు అమలును మరిచిపోయిందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న దుశ్చర్యలు అయిన మూసి, లగచర్ల , హైడ్రాల పై వంటి ప్రజా వ్యతిరేక విధానాలపై బీఆర్ఎస్, కేటీఆర్ పోరాటం చేస్తున్నారని అది తట్టుకోలేక అక్రమ కేసులు పెడుతున్నారని అన్నారు.ఫార్ములా ఈ లో అవినీతి జరిగిందని కేటీఆ్ప ఏసీబీ కేసుపెట్టడం ప్రభుత్వ ప్రోద్భలంతోనే అని స్పష్టం అవుతోందని అన్నారు.కాంగ్రెస్ నాయకుల ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడుతాం, అక్రమ కేసులకు భయపడం, ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోనే నిలదీస్తామని స్పష్టం చేశారు.ఫార్ములా ఈ రేసులో అవినీతి జరిగిందని అన్న సిఎం అసెంబ్లీలో చర్చ పెట్టడానికి ఎందుకు ముఖం చాటేశారని ప్రశ్నించారు.అక్రమ అరెస్టు జరిగితే తెలంగాణ ఉద్యమ స్పూర్తితో గల్లీ స్థాయి నుండి శాంతియుత ధర్నాలు రాస్తారోకోలు చేస్తామని తెలిపారు.పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఫార్ములా ఈ రేసు ప్రపంచ వ్యాప్తంగా కేవలం పది సంఖ్యలో ఉన్న నగరాల్లో మాత్రమే జరిగింది.కేటీఆర్ వలన భారతదేశంలో అది హైదరాబాద్ నగరంలో జరిగిందన్నారు.ఈ రేస్ను కేంద్ర ప్రభుత్వం నుండి అన్ని అనుమతులు తీసుకున్నాకే రాష్ట్రంలో నిర్వహించడం జరిగిందని స్పష్టం చేశారు.55 కోట్లు నేరుగా హెచ్ఎండీఏ ద్వారా ఫార్ములా ఈ రేసు సంస్థకు చెల్లింపులు జరిగాయని స్వయంగా కేటీఆర్ చెప్పిన విషయం గుర్తు చేశారు.రేవంత్ రెడ్డి ని ఫార్ములా ఈ సంస్థ కు చెందిన వ్యక్తి కలిసిన విషయాన్ని ఎందుకు దాచారని అడీగారు.అన్ని దేశాల ప్రజలు ఈ రేసును వీక్షించారు. అంతర్జాతీయ ఖ్యాతి హైదరాబాద్కు వచ్చింది ఇప్పుడు ఆ ఈ రేస్ను నిర్వహించకపోవడం వలన సదరు సంస్థ ప్రభుత్వంపై ఫిర్యాదు చేసిందని పేర్కొన్నారు.

**చల్లా ధర్మా రెడ్డి మాట్లాడుతూ**

రాష్ట్ర ప్రభుత్వం పరిపాలన, అభివృద్ధి ని పక్కకు పెట్టి అరెస్టులపై ఆసక్తి చూపిస్తోందని అన్నారు.మా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ని అరెస్ట్ చేస్తే చూస్తూ ఊరుకొము ఇప్పటికే తెలంగాణ వ్యాప్తంగా ఉన్న గ్రామాల్లో పెద్ద ఎత్తున చర్చ నడుస్తోందన్నారు.కేటీఆర్ ని అరెస్ట్ చేస్తే మరో ఉద్యమం ఎగిసిపడుతుంది.ప్రతీ మూడు నెలలకో కొత్త అంశాన్ని తెరపైకి తెస్తూ అరెస్ట్ అంటూ ప్రజలను డైవర్ట్ చేస్తున్నారని అన్నారు.

**నన్నపునేని నరేందర్ మాట్లాడుతూ...**

హైదరాబాద్ ఇమేజ్ ని దెబ్బతీసే వ్యక్తి సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పాలనలో అవినీతి పెచ్చుమీరిందని, అవినీతిని ప్రశ్నిస్తే కేసుల పాలు చేస్తున్నారు.ఇక్కడ కాంగ్రెస్ నాయకులు కబ్జాలకు తెగబడుతున్నారని ఆరోపించారు.ఈ జిల్లా మంత్రుల తీరు ఏమో ఆజంజాహి మిల్లు జాగా, వేముల వాడ కోడెల లొల్లి నడుస్తోందని విమర్శించారు.అనంతరం ముఖ్యల సమావేశాన్ని నిర్వహించారు.

# కేటీఆర్ పై అక్రమ కేసులు పెడుతున్న రేవంత్ ప్రభుత్వం

### ఐటి బ్రాండ్ ఇమేజ్ పెరిగింది కేటీఆర్ తోనే

### ఈ కార్ రేసే వల్ల హైద్రాబాద్ ప్రతిష్ట పెరిగింది

### సంక్షేమ పథకాలను గాలికి వదిలేసి,గాలి కేసులు పెడుతున్నారు

### తెలంగాణ సంస్కృతి మీద దాడి

### ప్రభుత్వము ఏర్పడి సంవత్సరం గడిచిన

### నర్సంపేట కి వచ్చిన నిధులు జీరో



నర్సంపేట, డిసెంబర్ 20,మేజర్ న్యూస్ ( సూర్య): కేటీఆర్ పై రేవంత్ రెడ్డి ప్రభుత్వం అక్రమ కేసులు పెడుతుందని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. శుక్రవారంనర్సంపేట పట్టణంలో నిర్వహించిన పత్రిక సమావేశంలో నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేటీఆర్ పైన అక్రమ కేసులు పెట్టి జైల్లో ఉంచాలని చూస్తుందని తెలిపారు. ఈ కార్ రేస్ ద్వారా హైదరాబాద్ ప్రతిష్టను ప్రపంచవ్యాప్తంగా పెంచిన కేటీఆర్ పైన అక్రమ కేసు పెట్టడం దుర్మార్గమన్నారు. మున్సిపల్ శాఖ మంత్రిగా మాజీ మంత్రి కేటీఆర్ ఐటీతో పాటు హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ పెంచారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపక్షాల పైన అక్రమ కేసులు పెట్టి జైల్లో పెట్టాలని కుట్రతో పరిపాలన చేస్తుందని తెలిపారు. ప్రజా సంక్షేమం కోసం పాలన చేయడం లేదని, ప్రజలు అనేక రకాల సమస్యలతో సతమత మవుతుంటే పరిపాలనను గాలి కొదిలేసి కుట్ర రాజకీయాలు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందన్నారు. తెలంగాణ సాంస్కృతి చరిత్ర పైన దాడి చేస్తున్నది రేవంత్ ప్రభుత్వం.తెలంగాణ తల్లి రూపాన్ని మార్చినారు తెలంగాణ గేయాన్ని మార్చినారు తెలంగాణ ఉనికిని చరిత్రను మార్చే ప్రయత్నం కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందన్నారు. తెలంగాణ వ్యతిరేకుల ఎజెండాతో కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని, ఫార్ములా ఈ రేస్ పైన కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న దుష్ప్రచారం ఇది దేశ ప్రతిష్టకు భంగం కలుగుతుందన్నారు. ఈ రేస్ లో అవినీతి జరగలేదని స్వయంగా వారి మంత్రి చెపుతున్నారు కేవలం రూల్స్ వాయులేషన్ మాత్రమే అంటున్నారు .దీనికి ఏసీబీ కేసు ఎలా వర్తిస్తుందో ప్రభుత్వం చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ రేస్ ఫార్ములా అంశం పైన అసెంబ్లీలో చర్చ పెట్టమంటే కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ సర్కార్ ఎందుకు భయపడుతుంది. ఓటుకు నోటు తో పట్ట పగలు దొరికిన దొంగ రేవంత్ రెడ్డి. కుట్రపూరితంగా కక్షతో ఎన్ని అక్రమ కేసులు పెట్టిన న్యాయపరంగా బిఆర్ఎస్ పార్టీ పోరాటం చేస్తుందన్నారు. నర్సంపేట మున్సిపాలిటీ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ,గెలిచిన ఎమ్మెల్యే సంవత్సర కాలంలో తెచ్చిన నిధులు గుండు సున్న అని పేర్కొన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం లో నేను ఎమ్మెల్యేగా తెచ్చిన అభివృద్ధి నిధులను పనులను ఆపివేసి టెండర్లను రద్దు చేసినారని తెలిపారు.గెలిచిన ఎమ్మెల్యే కాంట్రాక్టర్ గా కొత్తగా టెండర్లు వేసి నేను తెచ్చిన నిధులనే అభివృద్ధి పనులుగా చూపిస్తున్నారు. టి యు ఎఫ్ ఐ డి సినుండి తెచ్చిన 50 కోట్ల నిధుల పైన తప్పుడు ప్రచారం చేసి కోర్టుకు వెళ్లిన కాంగ్రెస్ నాయకులు ఈరోజు ఏ ముఖంతో ఆ నిధులతో మేము అభివృద్ధి చేస్తున్నామని చెబుతున్నారు. టి యు ఎఫ్ ఐ డి సినిధుల పైన గెలిచిన ఎమ్మెల్యే ఒక్కరోజైనా సమీక్ష సమావేశం నిర్వహించారా.!ఆరు కోట్ల నిధులతో నర్సంపేట మున్సిపాలిటీలో పాకాల ఆడిటోరియంను నిర్మిస్తె, ఎందుకు ప్రారంభించడం లేదు..మరో ఆరు కోట్లతో మున్సిపాలిటీలో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ను మంజురుచేస్తే ఎందుకు పూర్తి చేయడం లేదు.శాశ్వత మంచి నీటి పథకం కోసం అర్బన్ మీషన్ భగీరథ పథకం ద్వారా నిధులు తీసుకువచ్చాను పనుల ఎందుకు నిలిచిపోయాయి.మెడికల్ కళాశాల జిల్లా హాస్పిటల్ నర్సింగ్ కళాశాలలను పట్టించుకునే దిక్కులేదు వాటి అభివృద్ధిలో పురోగతి లేదు.పేద ప్రజల వైద్యాన్ని గాలికి వదిలేశారు, ఓపి కొత్త హాస్పిటల్లో ఐపి పాత హాస్పిటల్లో నడిపిస్తున్నారు.నర్సంపేట నియోజకవర్గ అభివృద్ధికి గెలిచిన ఎమ్మెల్యే ఏ పద్ధతిలో అభివృద్ధి నిధులు సాధించారో చెప్పగలరా.!మున్సిపల్ శాఖ మంత్రి గా ఉన్నా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ని ఒక్కరోజైనా ఎమ్మెల్యే కలిసి నర్సంపేట అభివృద్ధి పైన చర్చించారా. ముఖ్యమంత్రి మరియు ఎమ్మెల్యే మధ్య ఉన్న చిల్లర పంచాయితీతో నర్సంపేట నియోజకవర్గ అభివృద్ధి ఆగిపోయింది.నేను తెచ్చిన నిధులు దొంగ జీవోలు అని అన్నారు కదా మరి నీ సొంత కంపెనీతో కాంట్రాక్టు పనులు ఎలా చేస్తున్నావు ./మీడియా మిత్రులకు నా విజ్ఞప్తి నియోజకవర్గ అభివృద్ధి పైన డిబేట్ పెట్టండి సంవత్సరం కాలంలో వారు చేసిన పనులు ఏమిటో నేను తెచ్చిన నిధులు ఏంటో చర్చిద్దాం.జర్నలిస్టులకు ఇండ్ల నిర్మాణం టెండర్లు ఎందుకు రద్దైనవిప్రభుత్వ భూముల ఆక్రమణ భూవివాదాలు ,అవినీతి, పోలీస్ అక్రమకేసులు,అరాచకాలు పెరిగినవి.కోటి రూపాయల ప్రజాధనం వృధా చేసి ప్రజా సంఘాలకు ప్రజలకు ఉపయోగపడే ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ను క్యాంప్ ఆఫీస్ గా మార్చుకున్నారు అని అన్నారు. ఈ కార్యక్రమం లో పార్టీ నియోజక వర్గ మరియు పట్టణ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇండ్లు నిరుపేదలకు మాత్రమే చెందుతాయి

### అదనపు కలెక్టర్



నెల్లికుదురు డిసెంబర్ 20 మేజర్ న్యూస్(సూర్య): మండలంలోని ఎస్సీ బాయ్స్ హాస్టల్ ని కేజీబీవీ హాస్టల్లను మహబూబాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో శుక్రవారం పర్యవేక్షించి, ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో భాగంగా ఎస్సీ కాలనీలోపర్యటించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు హాస్టల్లోఅవసరమైన సదుపాయాలు అందుతున్నాయా లేదా పరిశీలించామని, అదేవిధంగారాష్ట్ర ప్రభుత్వంపంపిణీ చేస్తే ఇందిరమ్మ ఇళ్లలో,ఇండ్లు లేని నిరుపేదలకుప్రథమ ప్రాముఖ్యం ఉంటుందనిఅన్నారు.వారి వెంట తహసిల్దార్ కే రాజు, ఎంపీడీవో బాలరాజు,ఎంపీ ఓ పద్మ,పంచాయతీ కార్యదర్శి రాజేష్ అధికారులు తదితరులు ఉన్నారు.

## ఏపిజివి బ్యాంక్ టిజి బ్యాంక్‌లో విలీనం



సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్ , డిసెంబర్ 20: ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ ఏపి జివిబి టిజివి లో వీలీనం అవుతుంది. ఈ నేపథ్యంలో ఏపి జివి బ్యాంక్ టజి బ్యాంక్ గా మారనుంది. ఈ సందర్భంగా ఏపి జివిబి చైర్మన్ ప్రతాప్ రెడ్డి శుక్రవారం నిర్వహించిన ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ ఏపి జివిబి కు చెందిన 493 తెలంగాణ రాష్ట్ర శాఖలు , హైదరాబాద్ ప్రధాన కార్యాలయంగా గల తెలంగాన గ్రామీణ బ్యాంక్ లో విలీనం అవుతున్నట్లు చెప్పారు. విభజన సందర్భంగా కలిగే సాంకేతిక సమస్యల వల్ల డిసెంబర్ 28 నుండి 31 వరకు బ్యాంకింగ్ , మొబైల్ బ్యాంకింగ్ సేవలు అందుబాటులో ఉండవని తెలిపారు. ఖాతాదారులు ముందుగానే మీ లావాదేవీలను ప్రణాళిక చేసుకోవాలన్నారు. బ్యాంక్ శాఖలు ఇప్పటి వరకు ఉన్న స్థానాల్లో నే కొనసాగుతుందని, ఖాతా నంబర్ మారదన్నారు. ఏపి జివిబి వి -మొబైల్ బ్యాంకింగ్ అప్లికేషన్ అన్ ఇన్ స్టాల్ చేసుకొని టిజిబి మొబైల్ బ్యాంకింగ్ అప్లికేషన్ ఇన్ స్టాల్ చేసుకోవాలని తెలిపారు. ప్రస్తుత ఏపి జివిబి తెలంగాణ శాఖల ఖాతాదారులు టిజిబి ఇంటర్నెట్ బ్యాంకింగ్ సేవలను నమోదు చేసుకోవాలని ఏపిజివిబి చైర్మన్ కె. ప్రతాప్ రెడ్డి తెలిపారు.



## రోడ్డు అభివృద్ధి పనులకు అడ్డుపడుతున్న రైతు

ఇనుగుర్తి, డిసెంబర్ 20, మేజర్ న్యూస్ (సూర్య): ఇనుగుర్తి మండలంలోని వీరారెడ్డి పల్లి నుండి రూప్ల తండాకు మంజూరు అయిన బీటీ రోడ్డు మార్గం పనులకు ఓ రైతు అడ్డుపడుతూ శుక్రవారం రూపుల తండా వద్ద పురుగుల మందు డబ్బాతో నిరసన వ్యక్తం చేశాడు.తండా వాసులు తెలిపిన వివరాల ప్రకారం ఈర్యా అనే వ్యక్తి ఉద్దేశపూర్వకంగా రోడ్డు మార్గం అభివృద్ధి పనులకు అడ్డుపడుతూ పురుగుల మందు డబ్బాతో తండా వాసులను భయ భ్రాంతులకు గురి చేయడంతో తండా వాసులు పోలీసులకు సమాచారం ఇవ్వగా సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు ఈర్యా అనే వ్యక్తిని అదుపులోకి తీసుకొని సమస్యను సద్దుమణిగించారు.

## 28 నుండి 31 వరకు ఏపీజీవీబీ సేవలు బంద్

### బ్యాంకు మేనేజర్ సత్యనారాయణ



తరిగొప్పుల డిసెంబర్ 20 మేజర్ న్యూస్ (సూర్య): ఈనెల 28 నుండి 31 వరకు ఏపీజీవీబీసేవలు బంద్ కానున్నాయని తరిగొప్పుల బ్యాంకు మేనేజర్ సత్యనారాయణ తెలిపారు. శుక్రవారం రోజున ఆయనమాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ పేరును తెలంగాణ గ్రామీణ బ్యాంకుగా నామ కరణం చేయడంతో ఖాతాదారులకు బ్యాంకు సేవలను జనవరి 1 నుండి అందిస్తామని తెలిపారు. ఒకే రాష్ట్రానికి ఒకే బ్యాంకు అనే కేంద్ర నిర్ణయంతో కేంద్ర ఆర్థిక సేవల విభాగం ఆదేశాల మేరకు తెలంగాణలో ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు స్థానంలో తెలంగాణ గ్రామీణ బ్యాంకు గా నామకరణం చేస్తున్నారని తెలిపారు. 28 నుండి 31 వరకు బ్యాంకు సేవలు నిలిపివేయడంతో ఖాతాదా రులు బ్యాంకు అధికారులకు సహకరించాలని సూచించారు. ఏవైనా లావాదేవీలు ఉంటే 28 లోపు చేసుకోవాలని వారు పిలుపునిచ్చారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందజేయాలి

**అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు**

**జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**

**కేసముద్రం మండలంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్**

**క్షేత్ర స్థాయిలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే చేయాలని ఆదేశించిన జిల్లా కలెక్టర్**

**ప్రభుత్వ పాఠశాలలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఇందిరమ్మ ఇండ్ల సర్వే తనిఖీ**



కేసముద్రం,డిసెంబర్ 20, మేజర్ న్యూస్ (సూర్య): ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాలలో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందజేయాలని, అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని మహ బూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు.జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ శుక్రవారం మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలంలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ కేసముద్రం స్టేషన్ జిల్లా పరిషత్ హైస్కూల్, కల్వల మోడల్ స్కూల్,





కేసముద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం,కేసముద్రం మండలం, పెనుగొండ, బోడ మంచ తండలలో ఇందిరమ్మ ఇండ్ల సర్వేలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ..జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల సర్వేను క్షేత్రస్థాయిలో పక్కగా



నిర్వహించాలని అన్నారు, కేసముద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మికంగా తనిఖీ చేసి హాజరు పట్టిక మందుల స్టాక్ వివరాలు ఇన్ పేషెంట్ ఔట్ పేషెంట్ వివరాలను అడిగి తెలుసుకున్నారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఎలాంటి అనారోగ్య సమస్యలు రాకుండా ప్రతి రోజు షెడ్యూలు ప్రకారము వైద్య పరీక్షలు,శిబిరాలు నిర్వహించి మందులు పంపిణీ చేయాలని సూచించారు, సాధారణ ప్రసవాలు ప్రోత్సహించా లన్నారు.కేసముద్రం స్టేషన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం సిద్ధం చేస్తున్న కిచెన్ గదిని జిల్లా కలెక్టర్ స్వయంగా సందర్శించారు. పిల్లలకు నాణ్యమైన రుచికర భోజనం అందించాలని,ఎలాంటి నిర్లక్ష్యం వహించదని తెలిపారు.తరగతి గదులలో పిల్లలతో మాట్లాడుతూ చదువుపై ఆసక్తితో ఉండాలని కేవలం విద్య ద్వారానే ఏదైనా సాధించవచ్చు అని విద్యార్థినీ విద్యార్థులకు సూచించారు,. పాఠశాల ఆవరణంలోని పరి సరాలను పరిశీలించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన డైట్ మెనూ ప్రకారం రుచికరమైన నాణ్యమైన భోజనం అందించాలని విద్యా, సానిటేషన్,వైద్యం విషయంలో నిర్లక్ష్యం వహించవద్దని సూచించారు,ప్రత్యేక అధికారులు సైతం క్షేత్రస్థాయిలో వసతి గృహాలు తనిఖీ చేయాలని,ఇందిరమ్మ ఇండ్ల సర్వేను క్షేత్ర స్థాయిలో పరిశీలించా లన్నారు. జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ వెంట కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి,జిల్లా విద్యాశాఖ అధికారి ఎ.రవీందర్ రెడ్డి, కేసముద్రం మండల తహసీల్దార్ దామోదర్, ఎంపీడీవో క్రాంతి సంబధిత శాఖల అధికారులు ఉన్నారు.

## రైస్ మిల్లులు తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్



గీసుగొండ డిసెంబర్ 20 మేజర్ న్యూస్ (సూర్య) మండలంలోని మణికంఠ రైస్ ఇండస్ట్రీస్ ,ఈశ్వర ఇండస్ట్రీ రైస్ మిల్లులను జిల్లా అడిషనల్ కలెక్టర్ సంధ్యా రాణి,డిసిఎస్ఓ,డిఎం సివిల్ సప్లైస్ ఆధ్వర్యంలో ఆకస్మికం గా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ ఖరీఫ్ 24-25 సీజన్లో మణికంఠ ఇండస్ట్రీస్ 22,370 క్వింటాళ్ళు,ఈశ్వర ఇండస్ట్రీస్ గొర్రెకుంట 11,000 క్వింటాళ్ల వడ్లు దించుకున్నారని, మిల్లుటనేజీ ప్రకారం వడ్లు దించుకోవాలని,వెంటనే ఓపిఎంఎస్ లో యాక్సెప్ట్ చేసి రైతులకు దాన్యం డబ్బులు పడే విధంగా చూడాలని ఆదేశించారు.గీసుగొండ తహశీల్దార్ రియాజుద్దీన్,ఆర్ ఐ సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## న్యూట్రిషన్ సమస్య పరిష్కారానికి అధికారులు సమన్వయంతో పని చేయాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి సూర్య ప్రతినిధి డిసెంబర్ 20 మేజర్ న్యూస్: న్యూట్రిషన్ సమస్య పరిష్కారానికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు శుక్రవారం ఐడిఓసి కార్యాలయపు కాన్ఫరెన్స్ హాలులో మహిళా శిశు సంక్షేమ, విద్యా, వైద్య, గ్రామీణాభివృద్ధి, పౌర సరఫరాలు, వ్యవసాయ, ఉద్యానవన శాఖల అధికారులతో జిల్లా స్థాయి న్యూట్రిషన్ కమిటి సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిల్లలు, గర్భిణీ స్త్రీలు, పాలిచ్చే తల్లుల ఆరోగ్య పరిస్థితులు, పోషకాహార లోపాలు, వాటి పరిష్కారాలపై ప్రత్యేక పర్యవేక్షణ చేయాలన్నారు. చిన్నారుల, గర్భిణీల, బాలింతల ఆరోగ్య సంరక్షణ కు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. నిరంతర పర్యవేక్షణ, సమాచార సేకరణను కొనసాగించాలని ఆయన పేర్కొన్నారు. గ్రామాల్లో ఆరోగ్య క్యాంపులు ఏర్పాటు చేసి, ప్రజలకు పోషకాహారం పై అవగాహన కల్పించాలన్నారు. పిల్లల తల్లుల కోసం ప్రత్యేక శిక్షణా శిబిరాలను నిర్వహించాలని పేర్కొన్నారు. ముఖ్యంగా అంగన్వాడీ కేంద్రాల ద్వారా పోషక ఆహారం పంపిణీ, పాఠశాలల్లో





మధ్యాహ్న భోజన పథకం అమలు, ఆరోగ్య బృందాల ద్వారా హెల్త్ క్యాంపులు నిర్వహణకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.అంగన్ వాడి కేంద్రాలలో కిచెన్ గార్డెన్ లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. గత సంవత్సరం పోషన్ వాటికలో భాగంగా జిల్లాలో 31 అంగన్వాడి కేంద్రాలలో కిచెన్ గార్డెన్లు ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రతి అంగన్వాడి కేంద్రంలో కిచెన్ గార్డెన్ పెంచాలని పంచాయితీ కార్యదర్శులు, ఎంపీడీఓలు క్షేత్ర స్థాయిలో పర్యటించి కిచెన్ గార్డెన్స్ ఏర్పాటుపై జాభితా ఇవ్వాలని సూచించారు.ఈ సమావేశంలో సంక్షేమ అధికారి చిన్నయ్య, వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మధుసూదన్, విద్యాశాఖ అధికారి రాజేందర్, వ్యవసాయ అధికారి విజయభాస్కర్, డిఆర్డిఓ నరేష్, సిపిఓ బాబురావు, ఆర్ డబ్ల్యూ ఎస్ ఈ ఈ నిర్మల, పౌర రఫరాల అదికారి శ్రీనాద్,ఆర్డీవో మంగీలాల్, పోషణ అభియాన్ జిల్లా కో ఆర్డినేటర్ యోచన తదితరులు పాల్గొన్నారు.

# కాకతీ కదన భేరిని జయప్రదం చేయండి



### సిపిఎస్ రద్దుకై పోరుకు ఉద్యోగులు సిద్ధం కావాలి

### సిపిఎస్ ఉద్యోగ సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు అన్నవరం రవికాంత్

ములుగు రూరల్, డిసెంబర్ 20 (మేజర్ న్యూస్ సూర్య) : కొత్త పెన్షన్ విధానం రద్దుచేసి పాత పెన్షన్ విధానం కొనసాగించాలని కోరుతూ ఈనెల 22 ఆదివారం రోజున వరంగల్ లోని ఇస్లామియా కాలేజ్ గ్రౌండ్ లో మధ్యాహ్నం 3 గంటలకు జరిగే కాకతీ కదన భేరి సభను జయప్రదం చేయాలని సిపిఎస్ ఉద్యోగ సంఘం ములుగు జిల్లా అధ్యక్షుడు అన్నవరం రవికాంత్ పిలుపునిచ్చారు. శుక్రవారం రోజున ములుగు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలలో కాకతీ కదన భేరి పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అన్నవరం రవికాంత్ మాట్లాడుతూ సిపిఎస్ అనే మహమ్మారి వల్ల హైకోర్టు న్యాయమూర్తులకు 10,000 నుండి 15 వేల వరకు పెన్షన్ వస్తే రిటైర్మెంట్ అయిన న్యాయమూర్తులు ఎలా బతకాలి అని ప్రశ్నించారు. అర కొర పెన్షన్ దయనీయం అని సుప్రీం కోర్టు వ్యాఖ్యానించింది అంటే చిన్న స్థాయి సిపిఎస్ ఉద్యోగి పరిస్థితి రాబోయే రోజులలో ఇంకెలా ఉంటుందో ఆలోచించుకోవాలన్నారు. ఇప్పటికే రిటైర్మెంట్ అయిన సిపిఎస్ ఉద్యోగికి 1000, 2000 రూపాయల పెన్షన్ వస్తుంది అని ఆ మొత్తం ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ పథకాల కన్న తక్కువ అన్న విషయం గమనించాలని ఆయన అన్నారు. సిపిఎస్ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల సాధనకోసం ఈనెల 22 ఆదివారం రోజున జరిగే కాకతీ కదన భేరి సభని విజయవంతం చేయడానికి ప్రతి ఒక్క సిపిఎస్ ఉద్యోగి కదలి రావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమానికి మద్దతు తెలియజేసిన ములుగు జిల్లా జేఏసీ కన్వీనర్ మడుగూరి నాగేశ్వరరావు, టీఈఏ జిల్లా అధ్యక్షులు గుల్లగట్టు సంజీవ, నాయకులు మొగిలి వివిధ శాఖల జిల్లా అధికారులకు రవికాంత్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎస్ ఉద్యోగ సంఘం జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ మహి పవన్, మీడియా ఇన్చార్జి సమ్మయ్య, ఈ.సి మెంబర్ నరసింహ స్వామి, తిరుపతి వీఆర్వోల సంఘం నాయకులు వీరస్వామి, సూరయ్య నరహరి, సిపిఎస్ ఉద్యోగులు శశికాంత్, సరిత, కిరణ్, వివిధ శాఖలల్లో పనిచేస్తున్న సిపిఎస్ ఉద్యోగులు పాల్గొన్నారు.



# ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే అక్రమకేసులా

### కక్షసాధింపులపై కాదు ప్రజాపాలనపై దృష్టి పెట్టండి

### పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

పరకాల డిసెంబర్ 20 మేజర్ న్యూస్ (సూర్య) : ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు పెట్టడం కాకుండా ప్రజాపాలనపై రేవంత్ రెడ్డి దృష్టి సారించాలని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి తెలిపారు. శుక్రవారం జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ సిఎం రేవంత్ రెడ్డి ప్రజాపాలన పక్కన పెట్టేసి కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నారని,కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే కాళేశ్వరం ప్రాజెక్ట్ లక్ష కోట్ల అవినీతి,ఫోన్ టాంపరింగ్ కేసులు,డ్రగ్స్ అని హడావుడి చేసాడని అందులో ఒక్కటి కూడా రుజువు చేయలేకపోయాడని ఆరోపించారు. కొత్తగా ఈ కార్ రేస్ లో అవినీతి అంటూ కొత్త డ్రామా మొదలు పెట్టాడని,శుక్రవారం వస్తె కొత్త డ్రామా మొదలు పెట్టి డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నాడని మండిపడ్డారు.ఎవరైనా ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే అక్రమకేసులు పెట్టి అరెస్టులు చేయడం తప్ప ప్రజాపాలనపై దృష్టి పెట్టింది లేదని అన్నారు.ఈ కార్ రేస్ లో అవినీతి జరిగితే అసెంబ్లీలో చర్చపెట్టమని అసెంబ్లీ అడిగితే దానికి సమాధానం లేదని,పైగా అసెంబ్లీ సాక్షిగా పేపర్లతో బిఆర్ఎస్ ఎమ్మెల్యేలపై దాడి చేశారని తెలిపారు. ప్రపంచ దేశాలలో జరిగే ఈ కార్ రేసింగ్ ని ఇండియాలో మన హైదరాబాద్ లో జరిగేలా కృషి చేసిన ఘనత,ప్రపంచ పటంలో తెలంగాణలోని హైదరాబాద్ ని నిలబెట్టిన ఘనత కేటీఆర్ దే నని పేర్కొన్నారు. కేటీఆర్ నాయకత్వంలో ఐటి,ఇండస్ట్రియల్,ఫార్మా రంగాలు ఎంతో అభివృద్ధి చెందాయని అన్నారు.వేములవాడ రాజన్న సన్నిధిలో మీటింగ్ పెట్టి ప్లేట్ భోజనానికి రూ.32 వేలు బిల్లు పెట్టి,100 మందికి రూ.32 లక్షల బిల్లు పెట్టారట దానిపైన ఎంక్వైరీ పెట్టారా అని ప్రశ్నించారు. ఆరునెలల నుండి ఏదో అక్రమ కేసు పెట్టి కేటీఆర్ ను అక్రమ అరెస్ట్ చేయాలని రేవంత్ రెడ్డి ప్రయత్నిస్తున్నాడని మండిపడ్డారు. దమ్ముంటే కేటీఆర్ ని అరెస్ట్ చేసి చూడు ఏమవుతాదో తెలుస్తదని సీఎం కు సవాల్ విసిరారు. గ్రామాలలో తిరిగితే మీ పరిస్థితి,మీ పార్టీ పరిస్థితి తెలుస్తుందని అన్నారు. ఇప్పటికి గురుకుల పాఠశాలల్లో జరుగుతున్న సంఘటనలపై చర్చించే సమయం లేదని,ఓవర్సీస్ స్కాలర్ షిప్ లో 20 లక్షల సాంక్షన్ చేయడానికి 5 లక్షలు అడుగుతున్నారట దానిమీద ఎంక్వైరీ చేయాలని డిమాండ్ చేశారు. గ్రామాలలో అభివృద్ధి పనులు చేసిన సర్పంచులకు బిల్లులు ఇవ్వలేదని,వారికి కుటుంబాలు రోడ్డుపైన పడుతున్నాయని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే రైతుబంధు పైసలు 7 వేల పొంగులేటి ఇవ్వలేదా, పొంగులేటిపై జరిగిన ఈడిదాడులు సంగతి ఏమైందని ప్రశ్నించారు.ఇప్పటికైనా ప్రశ్నించిన వారిపై కక్ష సాధింపులు ఆపి ప్రజాపాలనపై, రాష్ట్ర అభివృద్ధికై దృష్టి సారించాలని ఆయన అన్నారు.







# ఏబిసిడి వర్గీకరణ కోసం ఏకమవ్వాలి

చిట్యాల, డిసెంబర్ 20 మేజర్ న్యూస్: ఎస్సీ వర్గీకరణ కోసం మాదిగలంతా ఏకం కావాలని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు నేరెళ్ల ఓదెలు అన్నారు. గురువారం రాత్రి మండలం లోని ఒడితల, బావుసింగ్ పల్లి లో ఎమ్మార్పీఎస్ కార్యకర్తల సమావేశం మండల అధ్యక్షులు దొడ్డ శంకర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా నేరెళ్ల ఓదెలు మాట్లాడుతూ మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు నూతన గ్రామ కమిటీ లు నిర్మాణం కోసం మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి, ఎం ఎస్ పి ఎమ్మార్పీఎస్ మహిళా కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. మాలలకు కొమ్ము కాస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం తక్షణమే స్పందించి ఏ బి సి డి వర్గీకరణ అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం రెండు గ్రామాల కమిటీలను ఎన్నుకున్నారు. ఒడితల గ్రామ కమిటీ అధ్యక్షులు కాంపల్లి శ్రీకాంత్, ఉపాధ్యక్షులుగా ఎర్రబెల్లి రవి, ప్రధాన కార్యదర్శిగా కాంపల్లి రమేష్, కార్యదర్శి ఎర్రబెల్లి నిశాంత్ సంయుక్త కార్యదర్శి మారాటి బిక్షపతిలను ఎన్నుకున్నారు. బావుసింగ్ పల్లి గ్రామ కమిటీ అధ్యక్షులుగా కలువల రమేష్, ఉపాధ్యక్షులు ఇంజపెల్లి శీను, ప్రధాన కార్యదర్శి దూడపాక నర్సయ్య, కార్యదర్శి కలువల పెద్ద సారయ్య, సహాయ కార్యదర్శి గోవిందుల బాబు, సంయుక్త కార్యదర్శి కలువల సంపత్, కోశాధికారి శనిగరపు అశోక్ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కట్కూరి మొగిలి, నాయకులు పల్లపల్లి రవి, అనుబంధ సంఘాలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముందస్తు క్రిస్మస్ వేడుకలు



కాటారం, డిసెంబర్ 20, మేజర్ సూర్య న్యూస్: కాటారం మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య స్వగృహంలో కాటారం డివిజన్ పాస్టర్స్ ఆధ్వర్యంలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు నిర్వహించి, కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ సమ్మయ్య మాట్లాడుతూ విభిన్న మతాలకు పుట్టినిల్లు భారతదేశం అని తెలిపారు. క్రైస్తవులు చేసుకునే పండుగలలో క్రిస్మస్ అత్యంత ముఖ్యమైనదని తెలిపారు. కాటార మండలంలోని క్రైస్తవ సోదరీ సోదరీమణులకు ముందస్తు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాస్టర్స్ అబ్రహం, డేవిడ్ మార్, ఆడమ్, జీవరత్నం, బాన్సీలాల్, ఆత్మకూరి కుమార్, బీరెల్లి మహేష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా బహిరంగ క్షమాపణలు చెప్పాలి

### వర్ధన్నపేటలో అమిత్ షా దిష్టిబొమ్మ దగ్ధం చేసిన మాల మహానాడు నేతలు



వర్ధన్నపేట,20డిసెంబర్(మేజర్ న్యూస్ సూర్య); కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా బహిరంగ క్షమాపణలు చెప్పాలని మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి గొర్రె రమేష్ డిమాండ్ చేశారు.శుక్రవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పై పార్లమెంట్ సాక్షిగా కేంద్ర హోం మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ మాల మహానాడు ఆధ్వర్యంలో ధర్నా చేపట్టి,కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశం సహా ప్రపంచ దేశాలు ఎంతగానో గౌరవించే అంబేద్కర్ పట్ల అమిత్ షా అగౌరవపరిచే విధంగా ప్రస్తావించడం బాధాకరమని విచారం వ్యక్తం చేశారు.దేశ ప్రధాని,బీజేపీ జాతీయ అధ్యక్షులు,కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా బేషరతుగా అంబేద్కర్ పై చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవడంతో పాటు అంబేద్కర్ వాదులకు దళిత సంఘాల నేతలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు బెజ్జం పాపారావు, బంగారు సదానందం, రవి,బందెల ప్రవీణ్,బొగ్గుల కొమ్మాలు,స్వామి, లింగాల రంజిత్, కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.



# అక్రమ కేసులతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు



### కేటీఆర్ పై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలి

### జిల్లా కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ఆధ్వర్యంలో ధర్నా

### మాజీ ఎమ్మెల్యే గండ్ర అరెస్టు పోలీస్ స్టేషన్ కు తరలింపు

### ధర్నా సందర్భంగా ఉద్రిక్తత



భూపాలపల్లి సూర్య ప్రతినిధి డిసెంబర్ 20 మేజర్ న్యూస్: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అక్రమ కేసులతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. కార్ రేస్ కేసులో కేటీఆర్ పై కేసు నమోదు చేయడం పట్ల నిరసన వ్యక్తం చేస్తూ శుక్రవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలో గండ్ర ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన పార్టీ బి ఆర్ ఎస్ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిసంవత్సర కాలంగా డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ మంత్రి, ఎమ్మెల్యే కేటీఆర్ పై ఏసీబీ పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని, డిమాండ్ చేశారు హైదరాబాద్ ను అంతర్జాతీయ స్థాయి నగరాల జాబితాలో చేర్చిన ఘనత కేటీఆర్ ది అన్నారు ప్రైవేట్ సంస్థ ద్వారా ఫార్ములా ఈ కార్ రేసును నిర్వహించాలని చూశామని కానీ అనివార్య కారణాల చేత ప్రైవేట్ సంస్థ ఈ కార్ రేసు నుండి తప్పుకుంటే,ఫార్ములా ఈ కార్ రేసు ఎక్కడ హైదరాబాద్ నుండి వెళ్ళిపోతుందనే ఉద్దేశ్యంతో హెచ్ఎండిఏ చట్టాల పరిధిలోనే ఫార్ములా ఈ కారు రేసుకి నిధులు కేటాయించడం జరిగిందన్నారు ఫార్ములా ఈ కార్ రేసు ద్వారా హైదరాబాద్ ఇమేజ్ అంతర్జాతీయ స్థాయికి పెరిగిందని తెలంగాణకు గ్రాండ్ ఇమేజ్ తో పాటు ఆర్థికపరంగా రూ.700 కోట్ల రూపాయలు లాభం వచ్చిందని రేవంత్ రెడ్డి ఇచ్చిన 6 గ్యారెంటీల గురించి ఎప్పుడూ ప్రశ్నించిన డైవర్షన్ పాలిటిక్స్ చేస్తూ కాలం గడుపుతున్నాడు తప్ప జనరంజకమైన పాలన చేయడం చేత కావడం లేదని ఎద్దేవా చేశారు. అనంతరం ధర్నా చేపట్టిన గండ్రతోపాటు పార్టీ నాయకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మహిళా నాయకులు టీబీజీకేఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముగ్గులు వేసి నిరసన తెలిపిన సమగ్ర శిక్షా ఉద్యోగులు



ములుగు, సూర్య ప్రతినిధి డిసెంబర్ 20 మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాల్లో విద్యాశాఖకు అనుబంధంగా ఉన్న సమగ్ర శిక్షాలో పనిచేస్తున్న ఉద్యోగస్తులు చేపట్టిన సమ్మె శుక్రవారం నాటికి 11 రోజుకు చేరింది. నిరవధిక సమ్మె కార్యక్రమంలో భాగంగా ముగ్గులు వేసి హలో హలో నిరసన తెలుపడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులు సర్వోతోముఖాభివృద్ధి చెందడానికి క్షేత్ర స్థాయిలో పనిచేస్తున్న సమగ్ర శిక్షా ఉద్యోగస్తులను తక్షణమే పే స్కేల్ ఇచ్చి రెగ్యులర్ చేయాలని తెలిపారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాల్లో విద్య బోధనలు చేస్తున్న ఉద్యోగస్తులు రోడ్డుపైకి వచ్చి నిలవధిక సమ్మె కార్యక్రమాలు చేస్తుంటే భావి భారత పౌరులు ఏ విధంగా తయారవుతారని జిల్లా అధ్యక్షులు తెలిపారు. సమగ్ర శిక్షా పనిచేస్తున్న ఉద్యోగస్తుల విభాగాలు రాసి నిరసన తెలుపుతూ తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నందున తక్షణమే ఫే స్కేల్ ఇచ్చి రెగ్యులర్ చేయాలని తెలియజేస్తూ రేపటిలోగా అసెంబ్లీలో తీర్మానం చేసి జీవో ఇవ్వాలని లేని ఎడల మా యొక్క నిరవధిక సమ్మె కార్యక్రమాలు రోజురోజుకు ఉదృతం చేస్తామని తెలుపుతూ వారం రోజులు అయినప్పటికీ కూడా ప్రభుత్వం స్పందించకపోవడం సమంజసం కాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం అధ్యక్షులు చల్లా భాస్కర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సోమిడి కరుణాకర్, కోశాధికారి కుమార్ పాడియా, మహిళ అధ్యక్షులు జీవనప్రియ, ఉపాధ్యక్షులు ఎండీ ఫిరోజ్, కార్యవర్గ సభ్యులు సుజాత, రమేష్ సమన్వయకర్తలు స్వాతి, ప్రవీణ్, విష్ణు, తిరుమల,స్వప్నలత, ప్రవీణ్, చిరంజీవి, విజయ్, దేవేందర్, సుబ్బారెడ్డి, సారయ్య, దేవి, లలిత, శారధ,యశోద, నీలంబాబు, తదితరులు పాల్గొన్నారు.



## తొర్రూర్ పెద్ద చెరువును ఆక్రమణల నుండి కాపాడండి

## ఎస్ ఆర్ ఎస్ పి .డి ఈ కి వినతిపత్రం

## ఇచ్చిన జాటోత్ సురేష్



తొర్రూర్ డిసెంబర్ 20 మేజర్ న్యూస్ (సూర్య)తొర్రూర్ మున్సిపల్ పరిధిలో ఉన్న పెద్ద చెరువు (ఊట చెరువు) ఆక్రమణలకు గురవుతుంది కావున చెరువులను కాపాడవలసిందిగా తొర్రూర్ ఎస్సారెస్పీ డి ఈ కి శుక్రవారం రోజున తొర్రూర్ మండల నివాసి జాటోత్ సురేష్ వినతి పత్రం,ఇచ్చినారు.చెరువుశిఖాల్లో ఇంటి జాగాలకు వ్యవసాయ భూములకు ఆక్రములకు గురి అవుతున్నది కావున ఆక్రమణదారుల నుండి చెరువు శిఖం భూములను లను కాపాడగలరని కోరుచున్నాం.

## డోర్నకల్ నియోజకవర్గ పాస్టర్ ఫెలోషిప్ అధ్యక్షుడిగా రామడుగు మహేందర్



మరిపెడ,డిసెంబర్ 20,మేజర్ న్యూస్(సూర్య):డోర్నకల్ నియోజకవర్గ అన్ని మండలాల దైవ సేవకులు డోర్నకల్ నియోజకవర్గ పాస్టర్ ఫెలోషిప్ అధ్యక్షుడిగా పాస్టర్ రామమడుగు మహేందర్ ను మరోసారి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. క్రిస్మస్ సెలబ్రేషన్ కమిటీ క్రైస్తవ పెద్దలు పాస్టర్ భాస్కర్ అధ్యక్షతన కమిటీ ఎన్నుకున్నారు.శుక్రవారం వారితో పాటు వైస్ ప్రెసిడెంట్ జే అబ్రహం,సెక్రటరీ జె డేవిడ్, ట్రెజరర్ సిహెచ్ రామాచారి,నూతనంగా కమిటీ సభ్యులు ఎన్నుకోవడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ ఏసుక్రీస్తు జన్మదిన సందర్భంగా క్రిస్మస్ పండుగను ఘనంగా జరుపుకుంటారని,ప్రస్తుతం గ్రామ గ్రామాన సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయన్నారు. నవంబర్ 25వ తేదీ నుండే క్రిస్మస్ సంబరాలకు క్రైస్తవ సోదరులు సిద్ధమవుతున్న పరిస్థితి ఉందని,ఏ ప్రార్థన మందిరం చర్చిలో చూసిన భక్తి భావం ప్రజ్వారిల్లుతూ, క్రైస్తవ సోదరులు మానవతా భావనతో వెలుగుతున్న పరిస్థితి ఉందన్నారు. మానవత్వము దయాగుణం వంటి లక్షణాలను మానవళికి పరిచయం చేసేందుకే ఏసుప్రభువు జన్మించారని అందరూ విశ్వసిస్తున్నారన్నారు.ఈ నేపథ్యంలోనే క్రిస్మస్ పర్వదినాన్ని డిసెంబర్ 25వ తేదీన ఘనంగా నిర్వహించేందుకు ఇప్పటికే ఆయా ప్రార్థన మందిరాల కమిటీ సభ్యులు ఏర్పాట్లలో నిమగ్నమయ్యారన్నారు. క్రైస్తవ సోదరులు క్రిస్మస్ వేడుకలకు తమ ఇంటిని ఎంతో అందంగా రూపొందించుకొని క్రిస్మస్ వేడుకలు జరుపుకుంటారన్నారు. క్రైస్తవులకు ఎంతో అత్యంత ముఖ్యమైన పండగగా కూడా జరుపుకోవడం జరుగుతుందన్నారు.నా ఎన్నికకు సహకరించిన దైవ సేవకులు పాస్టర్ లందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నాను అన్నారు.

# ప్రజా పాలనలో ముందస్తు అరెస్టు సిగ్గుచేటు

### మా హక్కుల కోసం అడిగితే అరెస్టు చేస్తారా

### పలు డిమాండ్లతో ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం చలో అసెంబ్లీ ముట్టడి పిలుపు

### ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు బందు మహేందర్ డిమాండ్

తొర్రూర్ డిసెంబర్ 20 మేజర్ న్యూస్ (సూర్య)శుక్రవారం విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని అఖిల భారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో అసెంబ్లీ ముట్టడికి పిలుపునివ్వడం జరిగింది దానిలో భాగంగా పోలీసులు గురువారం అర్ధరాత్రి బందు మహేందర్ ఇంటికి వచ్చి ముందస్తుగా అరెస్టు చేయడం సరికాదు ఇదెక్కడి ప్రజాపాలన అని అన్నారు.మా డిమాండ్స్ సంక్షేమ హాస్టల్లు, గురుకులాలు లో ఫుడ్ పాయిజన్ అయ్యి చనిపోతున్న విద్యార్థుల ను పట్టించుకోని రేవంత్ రెడ్డి ప్రభుత్వం అని అన్నారు.నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలి పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీ రియంబర్స్మెంట్ ను వెంటనే విడుదల చేయాలి.విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలి.ఎస్ ఎస్ ఎ ఉద్యోగులను రెగ్యులర్




చేయాలి.ముందస్తుగా ఎంత మందిని అరెస్టు చేసిన మా ఆందోళనలు ఆగవు. ఏఐఎస్ఎఫ్ నాయకుల అక్రమ అరెస్టులను ఖండిస్తున్నాం అరెస్టు చేసిన ఏఐఎస్ఎఫ్ నాయకులను బేశరత్తుగా విడుదల చేయాలి.

# రైతులకు మౌలిక సదుపాయాలు కల్పించాలి

### -శిథిలావస్థకు చేరుకున్న వ్యవసాయ మార్కెట్ కార్యాలయ గదులు

### -మార్కెట్ సమస్యలను ఎంపి, విప్ దృష్టికి తీసుకెళ్తాము

### -పరిశీలించిన చైర్మన్ ఇస్లావత్ సుధాకర్ నాయక్,వైస్ చైర్మన్ మదన్ గోపాల్ లోయ





మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్20 మేజర్ న్యూస్ (సూర్య ):మహబూబాబాద్ జిల్లా వ్యవసాయ మార్కెట్ సమస్యలను ఎంపి బలరాం నాయక్, ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే రాంచందర్ నాయక్,ఎమ్మెల్యే మురళినాయక్ ల దృష్టికి తీసుకెళ్తామనిమహబూబాబాద్ జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మెన్ఇస్లావత్ సుధాకర్ నాయక్ అన్నారు. శుక్రవారం శిథిలావస్థకు చేరుకున్న మహబూబాద్ జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయ గదులను మార్కెట్ కమిటీ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్ నాయక్, వైస్ చైర్మన్ మదన్ గోపాల్ లోయ లు అధికారులతో కలిసి పరిశీలించారు.సుమారు ఐదు దశాబ్దాల కాలం క్రితం నిర్మించినవి కావడం తో కార్యాలయపు గదులు పూర్తిగా అవసానా దశలోకి చేరుకున్నాయని వారన్నారు. మార్కెట్లోకి తమ ఉత్పత్తులను విక్రయించుకునేందుకు వచ్చు రైతులకు ఎటువంటి అసౌకర్యము కలిగిన సహించేది లేదని వారన్నారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు ఉన్నారు.

# కార్మిక శాఖకు మంత్రిని వెంటనే నియమించాలి



### - జిల్లా అధ్యక్షులు కొండ ఉప్పలయ్య

మరిపెడ,డిసెంబర్ 20,మేజర్ న్యూస్(సూర్య):తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరమైనా నేటికీ కార్మిక శాఖ కు మంత్రిని నియమించకుండా కాలం గడుపుతున్నారని ప్రభుత్వం వెంటనే కార్మిక శాఖ మంత్రిని నియమించాలని అదర్స్ కన్స్ట్రక్షన్ ఆఫ్ యూనియన్ (బీసీ డబ్ల్యూ ఎఫ్-సిఐటియు)జిల్లా అధ్యక్షులు కొండ ఉప్పలయ్య అన్నారు. శుక్రవారం మరిపెడ మండలంలోని గిరిపురం గ్రామంలో భవన నిర్మాణ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై సర్వే నిర్వహించి సభ్యత్వ నమోదు చేయించారు.ఈ సందర్భంగా కార్మికులతో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 25 లక్షల మంది భవన నిర్మాణ రంగం లో పనిచేస్తున్నారని తెలిపారు.ఈ కార్మికులంతా రోజువారిగా పని చేస్తేనే కుటుంబాలు గడిచే పరిస్థితి ఉందని కార్మిక శాఖ బోర్డు ద్వారా రావలసిన హక్కులను వారికి రానీయకుండా కేంద్ర ప్రభుత్వం అడ్డుపడుతుందని ఆయన ఆరోపించారు. ఇప్పటికే కార్మిక శాఖను ప్రైవేటు ఏజెన్సీలకు అప్పుజెప్పాలని కుట్ర చేస్తుందని ఆయన ధ్వజమెత్తారు.ఇప్పటికే చాలామంది కార్మికులకి రావలసిన బిల్లులు విడుదల చేయకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జాప్యం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం కార్మిక రంగంపై సవతి తల్లి ప్రేమను విడాలని ఆయన హితవు పలికారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం అయిన సందర్భంగా వారోత్సవాలు జరుపుకుంటున్న నేపథ్యంలో నేటికీ కార్మిక శాఖకు మంత్రిని నియమించకపోవడం శోచనీయమన్నారు, అడ్వైజర్ కమిటీ నియమించకుండా నిర్లక్ష్యం చేయడం సరైనది కాదన్నారు.కార్మిక శాఖలో జరిగే పరిణామాలకు ఎవరు బాధ్యత వహించాలని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.ఇప్పటికైనా ప్రభుత్వాలు స్పందించి కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కావాలంటే ఆ శాఖకు మంత్రిని నియమించాలని డిమాండ్ చేశారు.లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా కార్మికులందరినీ సమీకరించి రాష్ట్ర లేబర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు.ఈ సర్వేలో భవన నిర్మాణ కార్మికులు ఆ గ్రామ మాజీ సర్పంచ్, సెంట్రింగ్ మేస్త్రి పెద్ద బోయిన జనార్ధన్,మార్బుల్స్ యూనియన్ మండల నాయకులు పటాన్ యాకుబ్, గుడి సైదులు,ఎస్.కె పాషా, సయ్యద్ ఖలీల్,హుస్సేన్, ఏకాంబరం,అబ్దుల్,స్వామి, కరీం,తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పాలనపై ప్రజల్లో వ్యతిరేకత

**- ప్రశ్నిస్తున్న వారిపై కేసుల...?**

**- హామీలను అమలు చేయాలి**

**- డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్**



మరిపెడ,డిసెంబర్ 20,మేజర్ న్యూస్(సూర్య):కాంగ్రెస్ ప్రభుత్వం,సీఎం రేవంత్ రెడ్డి ఉద్దేశపూర్వకంగా కేటీఆర్ పై ఎఫ్ఐఆర్ నమోదు చేయించారని,గ్యారంటీలపై ప్రశ్నిస్తున్న కేటీఆర్ పై అక్రమ కేసును ఖండిస్తున్నామని డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు. శుక్రవారం ఆయన మరిపెడ మున్సిపల్ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై పెట్టిన కేసును ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా అన్ని విషయాల్లో ఫెయిల్ అయ్యారని,కేటిఆర్ పై కేసు నమోదు కూడా కక్షసాధింపు చర్య మాత్రమే అన్నారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని పద్దతిమార్చుకొని,పాలనపై రేవంత్ రెడ్డి దృష్టి పెడితే మంచిదని హితవు పలికారు. కేటీఆర్ అరెస్టు చేస్తే భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మెన్ గుడిపూడి నవీన్ రావు,బీఆర్ఎస్ జిల్లా నాయకులు గుగులోతు వెంకన్న,గుగులోత్ రాంబాబు,తేజావత్ రవీందర్,షేక్ ఆయూబ్ పాషా,ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షుడు తాళ్లపల్లి రఘు,మండల నాయకులు దిగజర్ల శ్రీనివాస్,దుస్స నర్సయ్య, తదితరులున్నారు.

## నేత్రపర్వంగా అయ్యప్ప మహా దివ్య పడిపూజ





**పెద్ద సంఖ్యలో పాల్గొన్న అయ్యప్ప మాలాధారణ భక్తులు**

**పూజలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యేదంపతులు**

**అయ్యప్ప మాలధారణ భక్తులకు మహా అన్నదానం**

నెల్లికుదురుడిసెంబర్ 20 మేజర్ న్యూస్(సూర్య) అయ్యప్ప శరణుఘోషలతో బత్తిరి అనిల్ గౌడ్ ఇంటిఆవరణంలోమార్మోగింది. శుక్రవారంమండలంలోని ఎర్రబెల్లి గూడెంశివారురామంజపురంలో స్వామిమాజీ ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు,మాజీ ఎంపిటిసిబత్తిని అనిల్ గౌడ్ కృష్ణవేణి దంపతులు,కన్య స్వామిసుధాకర్ రావు(క్రిష్)ఆధ్వర్యంలో మహా దివ్య పడిపూజఘనంగా నిర్వహించారు. తొర్రూర్ అయ్యప్ప దేవాలయం ప్రధానఅర్చకులు శ్రీరేణిగుంట్లశివశర్మ గురుస్వామి చేతులమీదుగా మహా దివ్య పడిపూజఅంగరంగ వైభవంగా నిర్వహించారు. మహా దివ్య పడిపూజ సందర్భంగా ప్రాంగణాన్ని ప్రత్యేకంగా అలంకరించారు. ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన పర్వతగిరి కి చెందిన భజన మండలి ఆధ్వర్యంలో భక్తి పాటలను ఆలపించారు. వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన అయ్యప్ప మాలధారణ భక్తులు ఈకార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం అయ్యప్ప స్వాములకు భిక్షతోపాటుమహా అన్నదాన కార్యక్రమాన్నినిర్వహించారు. మహా దివ్య పడిపూజ లో అన్ని కుటీరాల గురు స్వాములు,అయ్యప్ప మలదరణ భక్తులు పాల్గొన్నారు. మహా దివ్య పడిపూజలోపాల్గొన్నమహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యేబానోత్ శంకర్ నాయక్ సీతామహాలక్ష్మి దంపతులుపాల్గొన్నారు. ఈ సందర్భంగా వారుఅయ్యప్పకు ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం కార్యక్రమనిర్వాహకులుబత్తిని అనిల్ కృష్ణవేణి దంపతులు వారిని ఘనంగాసన్మానించారు. ఈ కార్యక్రమంలోమాజీ ఎంపీపీఎర్రబెల్లి మాధవి,తొర్రూర్ మాజీ జెడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాస్,టిఆర్ఎస్ మండల అధ్యక్షులువెంకట్ రెడ్డి,టిఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ యాసం రమేష్,బత్తిని అజయ్ కుమార్,పాశం రమేష్ తదితరులు ఉన్నారు.

## తెలంగాణ సర్వే ల్యాండ్ రికార్డ్ వరంగల్ జిల్లా కార్యవర్గ ఎన్నికలు



వరంగల్ ప్రతినిధి, డిసెంబర్ 20 మేజర్ న్యూస్ (సూర్య)తెలంగాణ సర్వే ల్యాండ్ రికార్డ్ వరంగల్ జిల్లా కార్యవర్గ ఎన్నికల కు ముఖ్యఅతిథిగా టీఎన్జీవోస్ యూనియన్ వరంగల్ జిల్లా అధ్యక్షులు గజ్జల రామ్ కిషన్ పాల్గొని వారు మాట్లాడుతూ సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఉద్యోగులు ప్రతి ఒక్కరు టీఎన్జీవోస్ ఎ పిలుపు నిచ్చిన ఆ పిలుపులో భాగస్వాములు కావాలని, సంఘ బలోపేతానికి అందరూ కృషి చేయాలని, సర్వే ల్యాండ్ రికార్డ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన అన్నారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాని కి శుభాకాంక్షలు తెలియజేసినారు. నూతన కార్యవర్గ%శీ%ను పరిచయం చేయడం జరిగినది :తెలంగాణ సర్వే ల్యాండ్ రికార్డ్స్ స్పెషల్ యూనిట్ వరంగల్ జిల్లా అధ్యక్షులు గా వీ సందీప్, కార్యదర్శిగా కే వీరస్వామి, కోశాధికారి కుశాల్ కుమార్, ఉపాధ్యక్షులు జిసదయ్య, జి గీత, సహాయ కార్యదర్శిగా ఎస్ రాజిరెడ్డి, ఈ రజిత,ఆర్గనైజింగ్ కార్యదర్శిగా కె భాస్కర్, ప్రచార కార్యదర్శిగా ఆర్ సరస్వతి, కార్యవర్గ సభ్యులుగా జి విద్యశ్రీ, శ్రీనివాసరావు లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. ఈ కార్యక్రమం లో వరంగల్ జిల్లా కార్యదర్శి వేణుగోపాల్, రాష్ట్ర కార్యదర్శి సారంగపాణి, ఎన్నికల అధికారి ఎర్ర ప్రగడ, గణేష్, రాజేశ్వరరావు, సందీప్, సదయ్య, రాజేశ్వర చారి, తదితరులు పాల్గొన్నారు.

## దాడి కేసులో నలుగురుకి జైలు శిక్ష, జరిమానా




కురవి (సీరోల్ )డిసెంబర్ 20,మేజర్ న్యూస్ (సూర్య ):సీరోలు పోలీస్ స్టేషన్ పరిది లోని కురవి మండలం మోదుగులగూడెం జూజూర్ తండాకు చెందిన నలుగురు ముద్దాయిలకు నెల రోజుల జైలు, 6000 రూపాయల జరిమానా మహబూబాబాద్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ యు.తిరుపతి విధించారని సీరోల్ ఎస్ ఐ. సి. హెచ్ .నగేష్ .తెలిపారు. ఎస్ ఐ తెలిపిన వివరాల ప్రకారం 2020 సంవత్సరంలో ఇస్లావత్ రాజేందర్ తన పత్తి చేను చుట్టూ ముళ్ల కంచ వేయగా ముద్దాయిలు ఏ1 బానోతు కసన ఏ (2)బానోతు పూల ఎ (3)బానోతు పద్మ ఏ (4)బానోతు కూలియాలు కంచెను తీసివేసి వారి పశువులను పత్తి చేనులో మేపినారని అట్టి విషయం తెలుసుకున్న ఫిర్యాదుదారుని తల్లి ముద్దాయిలను అడగగా వారు నానా బూతులు తిడుతూ చేతులతో కొట్టినారని ఫిర్యాదుదారుడు అప్పటి ఎస్.ఐ బి.చంద్రమోహన్ కు పి టిషన్ ఇవ్వగ కేసు నమోదు చేసి కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేయడం జరిగిందని తెలిపారు. కోర్టులో సాక్షాధారాలను ప్రవేశ పెట్టి పబ్లిక్ ప్రాసిక్యూటర్ టి. జయలత కేసును వాదించగా కేసు పూర్వపరాలు పరిశీలించిన పిదప నేరస్థులకు శిక్ష ఖరారయ్యిందని ఎస్ ఐ తెలిపారు. ఈ సందర్భంగా కోర్టు కానిస్టేబుల్ ఎస్ కె తాజీమ్ ను ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్ అభినందించారని తెలిపారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు సనుప సుదర్శన్



గూడూరు డిసెంబర్ 20 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని దామరవంచ గ్రామపంచాయతీ పరిధిలోని కొట్టెం వెంకన్న అనారోగ్యంతో మరణించ గా మృతుని కుటుంబాన్ని సనప సుదర్శన్ మృతుని కుటుంబాన్ని పరామర్శించి ఆర్థికం సహాయంగా 2500 అందించారు ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు గడిల రమేష్, గాదే రవీందర్ రెడ్డి, దారం జానీ, గూడూరు మండలం మైనార్టీ సెల్ఉపాధ్యక్షుడు షేక్ యాకుబ్ పాషా,గ్రామ యూత్ అధ్యక్షుడు బంగారు సుధాకర్,యూత్ ప్రధాన కార్యదర్శి పబ్బోజు రాజు ఊకే కృష్ణ,కొట్టెం వెంకన్న,కొట్టెం శ్రీను,బంగారు వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# షెడ్యూల్డ్ కులాలప్రజలు ప్రధానమంత్రి అమలు చేసే పథకాలు తెలుసుకోవాలి

### ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్రీనివాస రావు

నెల్లికుదురుడిసెంబర్ 28మేజర్ న్యూస్(సూర్య) షెడ్యూల్డ్ కులాలప్రజలుప్రధానమంత్రి అనుసుచిత్ జాతి అభ్యుదయ యోజనయోజన పథకాల గురించి ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని ఎస్సీ కార్పొరేషన్ ఈ డి కె శ్రీనివాసరావు అన్నారు.శుక్రవారం మండలంలోని శ్రీరామగిరి గ్రామంలో జిల్లా షెడ్యూల్ కులాలసేవా సహకారఅభివృద్ధి సంస్థఆధ్వర్యంలో వివిధపథకాలపై,ప్రభుత్వం అందించేరుణాలపైఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్రీనివాసరావుఅవగాహన కల్పించారు.ఆయన మాట్లాడుతూ బ్యాంకు అనుసంధానంతో సబ్సిడీ రుణాలు,పథకాలు,స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ తో ఎస్సీ కార్పొరేషన్ ద్వారాఅమలు అయ్యే పథకాలపై ప్రజలకు అర్థమయ్యేలావివరించామని అన్నారు.ఈ కార్యక్రమంలోఎంపీడీవో బాలరాజు,ఏ ఈ ఓ సురేష్,ఏపీఎం వరదయ్య,ఏపీవో,స్పెషల్ ఆఫీసర్ మరియన్న,పంచాయతీ కార్యదర్శి సుంకరిమధు,అంబేద్కర్ యువజన సంఘం



అధ్యక్షులు మాధరి ప్రశాంత్,స్థానిక ఎస్సీ నాయకులుసంద శ్రీనివాస్,ఆరేపల్లి రామచంద్రు,బూర్గుల మోష,కొమ్ము శ్రీనివాస్,సతీష్,స్వామి,సాంబయ్య, వెంకటయ్య,రాములుతదితరులు పాల్గొన్నారు.

# మాల మహానాడు ఆధ్వర్యంలో అమీత్ షా దిష్టి బొమ్మ దహనం



గూడూరు డిసెంబర్ 20 మేజర్ న్యూస్( సూర్య ): మండలంలోని పోనుగోడు గ్రామంలో మాల మహానాడు సంఘం ఆధ్వర్యంలో కేంద్ర హెూం శాఖ మంత్రి అమీత్ షా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పై చెసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ శుక్రవారం రోజున అమీత్ షా దిష్టి బొమ్మ దహనం చేశారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా కార్యదర్శి బెజ్జం రమేష్, మాలమహానాడు మండల నాయకులు ముత్యం లక్ష్మినారాయణ,దామేర స్టాలిన్, కుల పెద్దల కనుకుల రాములు, ముత్యం విరస్వామీ,బత్తుల వేంకన్న, ముత్యం నర్సయ్య,మాల మహానాడు సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేటలో విద్యుత్ సరఫరాకు అంతరాయం..!

నర్సంపేట,డిసెంబర్ 20,మేజర్ న్యూస్ (సూర్య ):నర్సంపేట పట్టణంలో నేడు శనివారం రోజున ఉదయం 9 గంటల నుండి 10గంటల వరకు విద్యుత్ అంతరాయం కలగనున్నట్లు ఏ.ఈ విజయ భాస్కరరావు తెలిపారు. నర్సంపేట పట్టణంలోని సబ్ స్టేషన్ లో మరమత్తులు చేపట్టిన్నట్లు తెలిపారు. కారణంగా నర్సంపేట పట్టణంలో విద్యుత్ అంతరాయం జరుగుతుందన్నారు. కావున విద్యుత్ వినియోగదారులు సహకరించగలరని ఒక ప్రకటనలో కోరారు.

# విద్యారంగ స్థితిగతులపై కార్యచరణ రూపొందించుకుందాం

### టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మురళీకృష్ణ

### రాష్ట్ర మహాసభల గోడపత్రికలను ఆవిష్కరించిన టీఎస్ యుటిఎఫ్ మండల శాఖ

నెల్లికుదురుడిసెంబర్ 20 మేజర్ న్యూస్(సూర్య) ప్రభుత్వవిద్యారంగ స్థితిగతులపై కార్యచరణ రూపొందించుకుందామని టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మురళీకృష్ణ అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోటీఎస్ యుటిఎఫ్ రాష్ట్రమహాసభల వాల్పోస్టర్లను జిల్లా అధ్యక్షులుమురళి కృష్ణ టీఎస్ యుటిఎఫ్ మండలఅధ్యక్షులు రంజిత్ కుమార్ తో కలిసి ఆవిష్కరించారు. అనంతరం మురళీకృష్ణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఐక్య ఫెడరేషన్ తెలంగాణరాష్ట్రమహాసభలు డిసెంబర్ 28 29 30 తేదీలలోనల్లగొండలో నిర్వహించడంజరుగుతుందని,జిల్లా వ్యాప్తంగా అత్యధిక ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేయాలనిపిలుపునిచ్చారు. విద్యారంగ స్థితిగతుల పై,ఉపాధ్యాయులసమస్యలపై చర్చలు జరిపి పరిష్కార




దిశగాకార్యచరణ రూపొందించడానికి ఈ మహాసభలు దోహదపడతాయని అన్నారు.ఈ కార్యక్రమంలోపాఠశాల ప్రధానోపాధ్యాయులు రవి, నాయకులుజనార్ధన్,భాస్కర్,యుగంధర్,శేఖర్,మధుబాబు,ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# మండల సోషల్ మీడియా కన్వీనర్ గా కొండ కుమార్



తరిగొప్పుల డిసెంబర్ 20 మేజర్ న్యూస్ (సూర్య)తరిగొప్పుల బిఆర్ఎస్ మండల సోషల్ మీడియా కన్వీనర్ గా మండల కేంద్రానికి చెందిన కొండ కుమార్ ను శుక్రవారం రోజున మండల నాయకులు నియమించారు ఈ సందర్భంగా కుమార్ మాట్లాడుతూ తన మీద నమ్మకంతో మండల సోషల్ మీడియా కన్వీనర్ గా నియమించిన పార్టీ పెద్దలందరికీ ధన్యవాదాలు తెలుపుతూ పార్టీ సిద్ధాంతాలను ఆశయాలను ప్రజల్లోకి క్షేత్రస్థాయిలో తీసుకెళ్లి పార్టీని బలోపేతం చేయడానికి కృషి చేస్తానని ఎప్పటికప్పుడు ప్రజా సమస్యల పరిష్కారానికి తన వంతు ప్రయత్నం చేస్తానని తెలిపారు ఎన్నికైన కుమార్ కు తెరాస నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

# కేంద్ర హెూం మంత్రి అమిత్‌షాను వెంటనే డిస్మిస్ చేయాలి మాల మహానాడు




కాజీపేట డిసెంబర్ 20 మేజర్ న్యూస్ (సూర్య) కాజీపేట చౌరస్తాలో తేజోమయి మాల కుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షుడు మర్యాద కృష్ణ, ప్రధాన కార్యదర్శి బండి విజయ్ కుమార్ అధ్యక్షతన పార్లమెంట్ సభలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను వక్రీకరించి మాట్లాడిన కేంద్ర హెూంమంత్రి అమిత్ షాను వెంటనే కేంద్ర హెూం మంత్రి పదవి నుండి వెంటనే డిస్మిస్ చేయాలని మాల మహానాడు డిమాండ్ చేస్తూ కాజీపేట చౌరస్తాలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా తేజోమయి మాల కుల సంక్షేమ సంఘం అధ్యక్షులు మర్యాద కృష్ణ మాట్లాడుతూ అమిత్ షా రాజ్యాంగ బద్ధమైన పదవిలో ఉండి ప్రపంచ మేధావి అయిన డాక్టర్ భీమ్ రావ్ అంబేద్కర్ ను కించపరిచారు. మొదటి బిజెపి ప్రభుత్వము భారత రాజ్యాంగాన్ని తొలగించాలని ప్రయత్నిస్తున్నది. ఈ కుట్రలో భాగంగా పార్లమెంటులో ఈ విధంగా మాట్లాడడం భారత రాజ్యాంగం పై ప్రమాణం చేసి పదవి చేపట్టిన నాయకులు, నేడు రాజ్యాంగాన్ని విస్మరిస్తున్నారని, ప్రపంచ దేశాలు భారత రాజ్యాంగాన్ని, భీమ్ రావ్ అంబేద్కర్ ని స్మరిస్తుంటే, స్వదేశంలో మాత్రం కొంతమంది నాయకులు కుట్రపూరితమైన మాటలు మాట్లాడుతున్నారని, రాబోయే రోజుల్లో భారతీయ జనతా పార్టీకి తగిన గుణపాఠం చెపుతామని వారన్నారు. ఈ కార్యక్రమంలో తేజోమలకుల సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి బండి విజయ్ కుమార్, కోశాధికారి కొప్పుల గోవర్ధన్, తండమల్ల వేణు, ఈసారపు సత్యనారాయణ, బండి రామచందర్, పడిదెల శేఖర్ (బాచి), పోతుల సాంబయ్య, మధ్యల కార్తీక్, పర్లపల్లి రాజేష్, జానపట్ల యాదగిరి, బారాబరి ఉప్పల్ రావు, బండారి నరసింహ రావు, ఉగ్గుల భద్రయ్య, మరియాల ప్రవీణ్, బొబ్బిలి రాజేందర్, ధార సురేందర్, తప్పేట సాయి, చలమల్ల రాజ్ కుమార్, సింగారపు రాజు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులను ఖండించండి

### ఆటో కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

### బిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు




నర్సంపేట, డిసెంబరు 20,మేజర్ న్యూస్ (సూర్య):ఆటో కార్మికుల సమస్యలను పరిష్కరించాలని శాంతియుతంగా నిరసన తెలుపడానికి పిలుపునిస్తే పోలీసులు ఆటో యూనియన్ నాయకులను అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు అన్నారు. అరెస్ట్ కాబడి పోలీస్ స్టేషన్లో ఉన్న నవ తెలంగాణ ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షుడు కందికొండ శ్రీను గౌరవ సలహాదారులు పేడం వెంకటేశ్వర్లు, మాదన్నపేట అడ్డా అధ్యక్షుడు నరసయ్య, కరుణాకర్, సాయి, ప్రేమ్ లను బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు యువరాజు, హమాలీ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కొల్లూరి లక్ష్మీనారాయణలి పరమార్శించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లో ఉంచిన వారిని బేషరతుగా విడుదల చేయాలి,కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే మార్పు వస్తుందని మోసపోయారని. మహాలక్ష్మి పథకంతో ఆటో కార్మికులు రోడ్డున పడ్డారని రేవంత్ ప్రభుత్వం వచ్చిన సంవత్సర కాలంలో 28 మంది ఆటో డ్రైవర్లు ఆత్మహత్యకు పాల్పడ్డారని వారిని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు., మేనిఫెస్టోలో పెట్టిన విధంగా ఆటో కార్మికులకు జీవన భృతి కింద 12 వేల రూపాయలు ఇస్తామని చెప్పి ఇవ్వకుండా మాట తప్పిందని చనిపోయిన కార్మిక కుటుంబాలకు 50 లక్షల ఎక్స్గ్రేషియా చెల్లించాలని, ప్రతి ఆటో డ్రైవర్ కు నెలకు 12 వేల రూపాయల జీవనభృతి కల్పించాలని కార్మికులు ప్రమాదవశాత్తు మరణిస్తే లేబర్ శాఖ నుండి 5 లక్షల ఎక్స్గ్రేషియా గత ప్రభుత్వంలో ఉండేదని కార్మికుని కాంట్రిబ్యూషన్ లేకుండానే ప్రభుత్వమే అట్టి డబ్బు ఇన్సూరెన్స్ కు చెల్లించి డ్రైవర్ కుటుంబానికి అండగా నిలబడ్డదని అన్నారు. ఈ ప్రభుత్వం వచ్చాక ప్రభుత్వ నుండి కట్టాల్సిన కాంట్రిబ్యూషన్ ఇప్పటివరకు చెల్లించలేదని అన్నారు పై సమస్యల పరిష్కారం కోసం శాంతియుతంగా ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన వ్యక్తం చేసి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడానికి ప్రయత్నిస్తుంటే అరెస్టులు చేయడం సరికాదని అన్నారు.

# ఫిర్యాదులు వెంటనే స్వీకరించి బాధితులకు న్యాయం చేయాలి





### దేవరుప్పుల పోలీస్ స్టేషన్ లో వార్షిక తనిఖీలు

### - వర్ధన్నపేట ఏసీబీ అంబటి నర్సయ్య

దేవరుప్పుల డిసెంబర్ 20 (మేజర్ న్యూస్ సూర్య):వార్షిక తనిఖీల్లో భాగంగా శుక్రవారం దేవరుప్పుల పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన వర్ధన్నపేట ఏసీపీ అంబటి నర్సయ్య. ఈ సందర్భంగా స్టేషన్ పరిసరాలు, స్టేషన్ రికార్డ్స్, వర్టికల్స్ అమలు తీరు, స్టేషన్ లో విధులు నిర్వహించే సిబ్బంది కిట్ ఆర్టికల్స్, పెండింగ్లో ఉన్న గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసుల సి.డి ఫైల్స్ లను తనిఖీ చేసి స్టేషన్ పరిధిలో నమోదు అవుతున్న కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్బంగా ఏసీపీ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుల విషయంలో వెంటనే స్పందించి విచారణ చేపట్టి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలన్నారు. అధికారులు, సిబ్బంది అంకితభావంతో విధులను నిర్వర్తించాలన్నారు. నేరాల నియంత్రణకై పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో విజిబుల్ పోలీసింగ్ అమలు చేయాలని, విలేజ్ పోలీస్ అధికారులు తమకు కేటాయించిన గ్రామాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని గ్రామాల్లో తరచు పర్యటిస్తూ ప్రజలతో సస్సంబంధాలు కలిగి ఉండాలని, గ్రామాలకు సంబంధించిన పూర్తి సమాచారం విపివో ల దగ్గర ఉండాలని ఏదైనా సంఘటనలు జరిగితే వెంటనే ఉన్నత అధికారులకు తెలియజేయాలన్నారు. బ్లూ కోల్ట్ సిబ్బంది డయల్ 100 కాల్ రాగానే వెంటనే స్పందించి సంఘటన స్థలానికి చేరుకొని సమస్యలు పరిష్కరించాలని, రాత్రి సమయాల్లో విధులు నిర్వర్తించే బ్లూ కోల్ట్, పెట్రో కార్ సిబ్బంది పోలీస్ స్టేషన్ పరిధిలోని పాత నేరస్తులు, సస్పెక్ట్ లు, రౌడీ షీటర్లపై నిఘాను ఉంచాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి అక్రమ రవాణా, సేవించడం వంటి వాటిపై, అసాంఘిక కార్యకలాపాలపై నిరంతరం నిఘా ఉంచుతూ కట్టడి పనిచేయాలని, సైబర్ నేరాలు రోడ్డు భద్రత నియమాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. నూతనంగా చార్జ్ తీసుకున్న పోలీస్ కానిస్టేబుల్ లకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఏసీపీ వెంట సి.ఐ మహేందర్ రెడ్డి ఎస్.ఐ సృజన్ కుమార్ సిబ్బంది ఉన్నారు.

# కలెక్టర్ కార్యాలయం వరకు పాదయాత్ర గా కదులుతాం



### రైతు భేతమళ్ళ సహాదేవ్

### ఆరవ రోజుకు చేరిన రైతు కన్నీటి దీక్ష

### రైతు కన్నీటి దీక్షకు ప్రజాసంఘాల మద్దతు

కురవి డిసెంబర్ 20,మేజర్ న్యూస్ (సూర్య ):కురవిలో శాంతియుతంగా రైతు కన్నీటి రిలే దీక్ష ఆరవ రోజుకు చేరుకుంది ఈ సందర్భంగా రైతు సహాదేవ్ కురవి దీక్ష శిభిరం నుంచి మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు శాంతియుతంగా పాదయాత్ర చేసి కలెక్టర్ కు వినతిపత్రం అందచేస్తామని తెలిపారు. శుక్రవారం అంబెడ్కర్ యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నీరుడు సామేలు, బిఆరెస్ మండల ప్రధాన కార్యదర్శి నూతక్కి సాంబశివరావు, బిఎస్పీ జిల్లా ఉపాధ్యక్షులు తగరం నాగన్న, ఎఐఎస్ఎఫ్ మాజీ జిల్లా అధ్యక్షులు పోలేపాక వెంకన్న, హెచ్ నాగరాజు, ఎం ఆర్ పి ఎస్ వెంపటి శ్రీనివాస్, సీనియర్ నాయకులు జంగం రవి, ఉద్యమకారులు, గాయకులు పేర్ల గణేష్ దళిత నాయకులు కిన్నెర మల్లయ్య, మహబూబాబాద్ డిసిసిబి డైరెక్టర్ నలమాస సుధాకర్ గౌడ్, తదితరులు మద్దతు తెలిపారు.

### నాణ్యమైన రుచికరమైన ఫుడ్ అందిస్తూ ప్రజల ఆదరాభిమానాలు పొందాలి

### శ్రీమాతా ఫుడ్ కోర్ట్ సెంటర్ ను ఆదరించండి

### కొడకండ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నల్ల అండాలు - శ్రీరాములు



దేవరుప్పుల డిసెంబర్ 20 (మేజర్ న్యూస్ సూర్య):క్వాలిటీ విషయంలో రాజీ పడకుండా ఉంటే.. ఫుడ్ లవర్స్ తప్పకుండా ఆదరిస్తారని కొడకండ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నల్ల అండాలు - శ్రీరాములు అన్నారు. శుక్రవారం దేవరుప్పుల మండలంలోని సింగరాజుపల్లి గ్రామంలో నిర్వాహకులు నల్ల యాదగిరి అల్లుడు తాటికాయల శోభ - స్వామి నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీమాత ఫుడ్ కోర్ట్ సెంటర్ ను ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా కొబ్బరికాయ కొట్టి రిబ్బన్ కట్ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ మంచి ప్రాంతంలో ఈ ఫుడ్ కోర్ట్ సెంటర్ ను ఏర్పాటు చేశారని.. నాణ్యమైన రుచికరమైన ఫుడ్ అందిస్తూ నిర్వాహకులు ప్రజల ఆదరాభిమానాలు పొందాలని అన్నారు. క్వాలిటీ విషయంలో రాజీ పడకుండా ఉంటే.. ఫుడ్ లవర్స్ తప్పకుండా ఆదరిస్తారని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఇప్ప వీరారెడ్డి కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు కొండ మల్లారెడ్డి మండల యూత్ ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి వేణు కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ లింగాల రమేష్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు కొండ చిన్న మల్లారెడ్డి మట్ట రాములు చంద్రయ్య కొంగరి రాములు నర్సయ్య శీను ఎల్లయ్య గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

### ఎక్స్ గ్రేసియా చెక్కు అందజేత



కొత్తగూడ, డిసెంబర్ 20(మేజర్ న్యూస్ (సూర్య)కొత్త గూడ మండలం లోని పోగుళ్లపల్లి గ్రామానికి చెందిన కావటి సతీష్ అనే రైతు పాడి గేదె మేతకువెళ్ళిమృత్యువాత పడింది. శుక్రవారంరోజున మండల కేంద్రం లో ని సబ్ స్టేషన్ లో మృత్యువత పడిన గేదె కు సంబందించిన 40000 రూపాయల చెక్కు రైతు కావటి సతీష్ కు మండల విద్యుత్ అధికారి సురేష్ అందించారు.

# అజంజాహి కార్మికుల గోసకు మాజీ ఎమ్మెల్యే కారణం


### వల్లాల వెంకటరమణ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు



వరంగల్ ప్రతినిధి డిసెంబర్20 మేజర్ న్యూస్(సూర్య)వరంగల్ అజంజాహి మిల్ కార్మికులు పడుతున్న గోసకు తూర్పు నియోజకవర్గ బిఆర్ఎస్ మాజీ ఎంఎల్ఏ నన్నపునేని నరేందర్ అని బిజెపి నాయకులు వల్లాల వెంకటరమణ అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరంగల్ తూర్పు పూర్వపు ఎంఎల్ఏ నన్నపనేని నరేందర్ నిన్నటి ప్రెస్ మీట్ విడ్డూరంగా ఉందని,సామెతలు పొడుపు కథలు బ్రహ్మాండంగా అల్లాడని అన్నారు.అజంజాహి మిల్ కార్మిక యూనియన్ బిల్డింగ్ ఇంటి నెంబర్ ను ఆయన మేయర్ గా ఉన్నప్పుడు రద్దు చేయించి, ఇప్పుడు కార్మికుల పై ప్రేమను వల్లబోయాడం ఎందుకు అన్నారు.అలాగే మాంగల్య షాప్ మాల్ కు మధ్యవర్తిగా వ్యవహరించింది మీరే అని నగర ప్రజలకు తెలుసన్నారు.అంతేకాదు మాజీ ఎమ్మెల్యే మేయర్ గా ఉన్నపుడు కార్పొరేషన్ కార్యాలయం నుండి వర్కర్స్ యూనియన్ బిల్డింగ్ పాత్రలు మాయ మయిన విషయం నిజం కాద అన్నారు.అజంజాహి యూనియన్ ఎమ్ వి అర్ కార్యకలాపాలను పోలీసు వారితో అడ్డుకొని యూనియన్ ను విచ్చినం చేయడానికి కుట్ర చేసింది మీరే అని వరంగల్ లోకానికి మీ కపట నాటకం అంత తెలుసన్నారు.మాజీ మేయర్, మాజీ ఎంఎల్ఏ కార్మికుల నాశానానికి ముఖ్య పాత్ర వహించిన మొదటి కారకుడని అన్నారు.అలాగే మంత్రి భర్త కొండా మురళీ,జిల్లా లీగల్ సెల్ అథారిటీ 2024 ఆగస్టు లోనే రాజీ కుదిర్చి కాస%శీ% షాపింగ్ మాల్ యజమాని మోక మీదికి వచ్చారన్నారు.దానికి తోడు కార్మిక భవన్ స్థానం వేరొక వ్యక్తికి అండగా భూమి పూజకు కొండా మురళీ భూమి పూజ చేయడానికి వచ్చినందున కాశీబుగ్గ ప్రజలకు కార్మిక లోకానికి వొక్క దుర్ధినము అన్నారు.మాజీ మేయర్,మాజీ ఎంఎల్ఏ నన్నపనేని నరేందర్ కారణంగానే అజంజాహి కార్మికులు గోస పడుతున్నారు. అనేక ఇబ్బందులు గురవుతున్న కార్మికుల అసలు మొదటి కారణం మాజీ ఎంఎల్ఏ మేయర్ నరేందర్ చేసిన సంఘటన కాశీబుగ్గ ప్రజలకు తీవ్ర ఆవేదన చెందుతున్నారు.

# నేరాలకు పాల్పడితే చర్యలు తప్పవు






### సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా

హన్మకొండ ప్రతినిధి, డిసెంబర్ 20, మేజర్ న్యూస్ సూర్య:వరంగల్ మహానగరంలో నేరాలకు పాల్పడిన వారిపై చర్యలు తప్పవని నిందితులు ఎంత వారైనా వదిలిపెట్టే ప్రసక్తి లేదని హనుమకొండ సెంట్రల్ జోన్ డిసిపి షేక్ సలీమా అన్నారు.శుక్రవారం హనుమకొండలోని(సుబేదారి) హౌసింగ్ బోర్డ్ కాలనీలో హనుమకొండ ఏసిపి కె. దేవేందర్ రెడ్డి ముగ్గురు ఇన్స్పెక్టర్ లు సుబేదారి ,హనుమకొండ, కేయుసి లతో కలసి సైబర్ క్రైమ్, మైనర్ బాలురు వాహనాలు నడపటం, నేరాలు, అసాంఘిక కార్యకలాపాలు డ్రగ్స్,గంజాయి ఇతర నేరాలు జరుగుతున్నాయా ఎవరైనా అనుమానితుల పట్ల స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయవచ్చని స్థానిక కాలనీవాసులకు అవగాహన కల్పించి,సంబంధించిన పత్రాలు లేని వాహనాలు సీజ్ చేయడం జరిగింది. కార్డెన్స్ సెర్చ్ నిర్వహించారు. ఎవరైనా అనుమానం కలిగే విధంగా కదలికలు గుర్తించినట్లయితే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్లకు తెలియపరచాలని ప్రజలకు అవగాహన కల్పించారు. 20 టూ వీలర్స్ ,6 ఆటోలు ని సీజ్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సుబేదారి ఇన్స్పెక్టర్ పి సత్యనారాయణ రెడ్డి, హన్మకొండ ఇన్స్పెక్టర్ వై సతీష్., యూనివర్సిటీ ఇన్స్పెక్టర్ రవికుమార్, సబ్ 10 మంది ఇన్స్పెక్టర్లు , 100 మంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎఎన్ఎంల 48 గంటల నిరసన కార్యక్రమం ముగింపు

### రెండవ రోజు హాల్ టికెట్లను దగ్ధం చేసి నిరసన తెలిపిన ఏఎన్ఎంలు





వరంగల్ ప్రతినిధి డిసెంబర్20 మేజర్ న్యూస్(సూర్య)వైద్య ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న రెండవ ఏఎన్ఎంలు,ఈ.సీ.ఎ ఎన్. ఎంలు,అర్బన్ హెల్త్ సెంటర్స్ ఏ.ఎన్.ఎంలు, వైద్య విధాన పరిషత్ ఏఎన్ఎంలు, హెచ్.ఆర్డి ఏఎన్ఎంలు ఇతర అన్ని రకాల ఏ.ఎన్.ఎంలను రాత పరీక్ష లేకుండ యధావిధిగా రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. నిరసన లో భాగంగా వరంగల్ లోని డి ఎం హెచ్ ఓ కార్యాలయాల ముందు 48 గంటల నిరసన కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు రాత పరీక్షకు సంబంధించిన హాల్ టికెట్లను దగ్ధం చేసి నిరసన తెలియజేయడం జరిగింది.ఈ సందర్భంగా వైద్య ఆరోగ్య సంఘాల పోరాట కమిటీ రాష్ట్ర నేత,తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.యాద నాయక్ మాట్లాడుతూ వైద్య ఆరోగ్య శాఖలో కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న ఏ.ఎన్.ఎంలు 24 సంవత్సరాల నుండి రెగ్యులర్ కాకపోవడం అత్యంత దుర్మార్గమని ఆవేదన వ్యక్తం చేశారు.గత 24 సంవత్సరాలుగా సమస్యల పరిష్కారానికి వివిధ రూపాల్లో ఆందోళన పోరాటాలు, నిరవధిక సమ్మెలు చేసిన ప్రభుత్వం నేటికీ రెగ్యులర్ చేయకపోవడం ఎంతవరకు సమంజసం అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.రాత పరీక్షను వాయిదా వేయాలని రాష్ట్ర వ్యాప్తంగా కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న 6,500 మంది ఏఎన్ఎంలు డిమాండ్ చేస్తున్నారు.అందులో భాగంగానే రాష్ట్రంలోని 33 జిల్లాల ముందు 48 గంటల నిరసన కార్యక్రమాలు జయప్రదంగా ముగిసినట్లు యాద నాయక్ తెలిపారు.ప్రభుత్వం వెంటనే రాత పరీక్షను వాయిదా వేయాలని లేనియెడల ఆదివారం రోజు హైదరాబాదులో జరిగే రాష్ట్ర కమిటీ సమావేశంలో భవిష్యత్ కార్యాచరణ ప్రకటించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య సంఘాల పోరాట కమిటీ నాయకులు శ్రీనివాస్,సుజాత, సరోజ, చంద్రకళ,ప్రభావతి, సాంబలక్ష్మి,మంజుల,పుష్పలత,విజయ కవిత,భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

### అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లు పట్టివేత కేసు నమోదు - దేవరుప్పుల ఎస్ఐ సృజన్ కుమార్




దేవరుప్పుల డిసెంబర్ 20 (మేజర్ న్యూస్ సూర్య):దేవరుప్పుల మండల పరిధి గొల్లపల్లి గ్రామ వాగులో శుక్రవారం రాత్రి అక్రమంగా ఇసుక తరలిస్తున్న గుండాల మండలం బండకొత్తపల్లి గ్రామానికి చెందిన ననుబాల రమేష్, ననుబాల యాకస్వామి వీరిద్దరూ ట్రాక్టర్లతో అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారని నమ్మదగిన సమాచారం మేరకు వెంబడించి పట్టుకోవడం జరిగిందని ఎస్ఐ సృజన్ కుమార్ తెలిపారు. అక్రమంగా మైనింగ్ నిబంధనలకు విరుద్ధంగా ఇసుక తరలిస్తున్న రెండు టాక్టర్లను పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. ఎవరైనా అక్రమంగా ఇసుకను తరలిస్తే వారిపైన చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని, వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని, నిబంధనలకు విరుద్ధంగా అక్రమ రవాణా చేస్తే వెంబడించి పట్టుకొని కేసులు చేసి, టాక్టర్లు సీజ్ చేస్తామని ఎస్ఐ హెచ్చరించారు.

### క్షేత్ర పర్యటనలు పిల్లల జ్ఞాన సముపార్జనకు దోహదపడతాయి-ఎస్సై మురళీధర్ రాజ్



కేసముద్రం,డిసెంబర్ 20, మేజర్ న్యూస్ (సూర్య): క్షేత్ర పర్యటనలో భాగంగాకేసముద్రం విలేజ్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు శుక్రవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు కుర్న హరినాథ్ ఆధ్వర్యంలో కేసముద్రం మండల తహసిల్దార్ కార్యాలయం , మండల పరిషత్ కార్యాలయం, పోలీస్ స్టేషన్ ను సందర్శించారు.ఈ సందర్భంగా ఎస్సై మురళీధర్ రాజ్ మాట్లాడుతూ.. పిల్లలు పట్టుదలతో చదివి మంచి ఉద్యోగం సంపాదించాలని జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించా లని సూచిస్తూ, పోలీసులు శాంతి భద్రతలు కాపాడతారని ,సైబర్ క్రైమ్ లాంటి విషయాల్లో కూడా ప్రజలకు సేవలు అందిస్తారని వివరించారు.అలాగే తహసిల్దార్ కార్యాలయంలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ సౌజన్య , మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ అధికారి హరిప్రసాద్ ఆయా కార్యాలయాల విధులు , వివిధ స్థాయి ఉద్యోగస్తుల పనితీరును వివరించారు.ఈ క్షేత్ర పర్యటనలో పాఠశాల విద్యార్థులతో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కుర్న హరినాథ్, ఉపాధ్యాయుల గుండు సురేందర్, హేమలత లు పాల్గొన్నారు

# పాస్టర్ దుబాసి జాషువా ఆధ్వర్యంలో మున్సిపల్ పారిశుద్ధ కార్మికులకు చీరలు, బట్టల పంపిణీ

కాజీపేట డిసెంబర్ 20 మేజర్ న్యూస్ (సూర్య) కాజీపేట పట్టణం లోని 47వ డివిజన్ లో పాస్టర్ దుబాసి జాషువా ఆధ్వర్యంలో జి.డబ్ల్యూ.యం.సి పారిశుద్ధ కార్మికులకు క్రిస్మస్ పండుగ సందర్భంగా స్త్రీలకు చీరలు, పురుషులకు బట్టలు, దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి పాస్టర్ జాషువా మాట్లాడుతూ యేసు క్రీస్తు జన్మదినన్ని పురస్కరించుకొని ప్రపంచ మానవాళికి ఏసుక్రీస్తు జన్మ ఒక రక్షణ అని దేవుని మాటలు అక్కర గలవానికి పంచి పెట్టుట కొరకు అనే దేవుని మాటల ద్వారా పేదవారి కొరకు ఈ కార్యక్రమాన్ని జరిపించడం జరిగింది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ అర్బన్ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి గబ్బెట శ్రీనివాస్ మాట్లాడుతూ పాస్టర్ జాషువా 47 డివిజన్ పారిశుద్ధ కార్మికులకు క్రిస్మస్ పండుగ సందర్భంగా ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం ఎంతో స్ఫూర్తిదాయకమని ఇలాంటి కార్యక్రమాలు గత 12 సంవత్సరాల నుండి చేయడం, అనేక ప్రాంతాలలో చేయడం నేను చూస్తున్నాను అని అన్నారు. ఈ



కార్యక్రమంలో 47వ డివిజన్ మున్సిపల్ జవాన్ అరికిల్ల వెంకటస్వామి, చిట్యాల మహేష్, కాళేశ్వరం మునినాథ్, గోల్కొండ రమ, మాతంగి రజిని, విజయ, దుప్పటి శాంత తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక భవన కార్యాలయ ప్రారంభోత్సవం ముఖ్య అతిథిగా వేములకొండ సంపత్



వరంగల్ ప్రతినిధి డిసెంబర్20 మేజర్ న్యూస్(సూర్య)భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం దర్మసాగర్ మండల అధ్యక్షుడు ఏనుట్ల సధన్ రావు ఆధ్వర్యంలో జరిగిన నూతన కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర ప్రచార కార్యదర్శి,వరంగల్ జిల్లా ఇంచార్జీ వేములకొండ సంపత్ హజరై కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ కార్మికుల ఐక్యంగా ఉండడానికి, సంఘ బలోపేతానికి ఇలాంటి కార్యాలయాలు ఒక వేదికగా ఉండడం మంచి విషయం అని అన్నారు.ఈ కార్యక్రమం లో రాష్ట్ర ప్రచార కార్యదర్శి జిల్లా ఇన్చార్జి పంకిల కుమారస్వామి,జిల్లా కోశాధికారి జేరిపోతుల బిక్షపతి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గుర్రపు ప్రసాద్,మండల కార్యవర్గం గ్రామాల అధ్యక్ష కార్యదర్శులు కార్మిక సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## యాదవ సంఘం కొత్తగూడ మండల అధ్యక్షులుగా నునుబోతుల లింగన్న యాదవ్.



కొత్త గూడ డిసెంబర్ 20 (మేజర్ న్యూస్ (సూర్య)కొత్తగూడ మండలం యాదవ సంఘం మండల అధ్యక్షుడుగా ననుబోతుల లింగన్న యాదవ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారుమండల ప్రధాన కార్యదర్శిగా వల్లపు రమేష్ మండలయూత్ అధ్యక్షులు శిర బోయిన వీరన్న యాదవులను ఎన్నుకున్నారు. ఎన్నికలకు ముఖ్య అతిథిగా జిల్లా అధికార ప్రతినిధి తోటకూరి మధు ఆధ్వర్యంలో ఏకగ్రీవంగాఎన్నుకున్నారు.లింగన్న యాదవ్ తనఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు.కాళేశ్వరం మునినాథ్, గోల్కొండ రమ, మాతంగి రజిని, విజయ, దుప్పటి శాంత తదితరులు పాల్గొన్నారు.

## కివి పాఠశాల విద్యార్థిని కి రాష్ట్రస్థాయి మొదటి ర్యాంక్, జాతీయస్థాయి పోటీలకు ఎన్నిక



హనుమకొండ ప్రతినిధి, డిసెంబర్ 20, మేజర్ న్యూస్ (సూర్య)భారత వాతావరణ శాఖ నిర్వహించిన పోటీ లలో కివి పాఠశాల విద్యార్థినికి రాష్ట్రస్థాయి మొదటి ర్యాంక్, జాతీయస్థాయి పోటీలకు ఎంపిక.భారత వాతావరణ శాఖ వారు 150 వ ఫౌండేషన్ డే సందర్భంగా నిర్వహించిన పోటీ లలో వరంగల్ లోని కరీమాబాద్ ప్రాంతము నందు గల కివి పాఠశాల విద్యార్థిని రాచర్ల లక్ష్మీ ప్రసన్న కు రాష్ట్రస్థాయి లో మొదటి ర్యాంక్ సాధించడం జరిగినదని, వచ్చే నెల జనవరి 14, 15 తేదీ లలో ఢిల్లీ లో జరిగే జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడం జరిగిదని పాఠశాల ప్రిన్సిపల్ దాసి సతీష్ మూర్తి తెలిపారు. ఈ ఘనత సాధించిన విద్యార్థిని ని ప్రిన్సిపల్ దాసి సతీష్ మూర్తి, వైస్ ప్రిన్సిపల్ అన్నదేవర ప్రవీణ్ కుమార్, పాఠశాల డైరెక్టర్ దాసిరజని ప్రత్యేకంగా అభినందించారు.

# రైల్వే అధికారుల్లారా.. మూడో లైన్ సరే.. ప్రత్యామ్నాయ మార్గం ఏదీ..?

**-రైల్వే లైన్ కు అటుఇటు రాకపోకలు ఎలా...?**

**-అండర్ బ్రిడ్జ్, లాస్ట్ గేట్ మూస్తే జనానికి చుక్కలే**

**-ముంచుకొస్తున్న మూడోలైన్ ముప్పు**

**-కురవి రైల్వేగేట్ తెరవడంతోపాటు ప్రత్యామ్నాయ మార్గాలు చూడాల్సిందే**

**శంతన్ రామరాజు**

**కాంగ్రెస్ పార్టీ నాయకులు,**

**జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్20,మేజర్ న్యూస్ (సూర్య ):మూడో రైల్వే లైన్ సరే ప్రజలు అటుఇటు వెళ్ళడానికి ప్రత్యామ్నాయ మార్గాలు ఏర్పాటు చేస్తున్నారా..? అని కాంగ్రెస్ పార్టీ నాయకులు జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి శంతన్ రామరాజు మహబూబాబాద్ రైల్వే అధికారులను ప్రశ్నించారు. జిల్లాగా రూపాంతరం చెందిన మానుకోటలో రోజురోజుకూ ట్రాఫిక్ సమస్యలు తీవ్రంగా ఉన్నాయన్నారు. మానుకోటను రెండుగా చీలుస్తున్న రైల్వే లైన్ దాటడానికి అండర్ బ్రిడ్జి, లాస్ట్ గేట్ మాత్రమే ఉన్నాయన్నారు. ఫ్లైఓవర్ బ్రిడ్జి ఊరికి దూరంగా ఉండడంతో ఉన్నా లేనట్టే అన్నారు. కొద్ది నెలల క్రింద లాస్ట్ గేటు, అండర్ బ్రిడ్జిలు మరమ్మతులు జరిగినప్పుడు కొత్తబజార్ పాతబజార్ రాకపోకలకు జనాలు పడ్డ ఇక్కట్లు మామూలుగా లేవన్నారు. మానుకోటలో ఉన్న లక్ష జనాభతో పాటు నిత్యం వివిధ అవసరాల నిమిత్తం ఇంకో లక్షమంది జనం మానుకోటకు రావడమో.. ఈ ప్రాంతం గుండా రాకపోకలు సాగించడమో చేస్తున్నారన్నారు. రైల్వే విషయంలో ఇన్ని సమస్యలు ఉన్నా గత పాలకులు మొద్దునిద్రపోయారన్నారు.




ఉమ్మడి రాష్ట్రంలో రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి యాభై ఏడు కోట్ల నిధులు విడుదలైతే వాటిని ఉపయోగించుకోలేని అసమర్థత గత పాలకులదని ఎద్దేవా చేశారు. ఇప్పుడు మూడోలైన్ ముప్పు ముంచుకొస్తోందని ఆందోళన వ్యక్తంచేశారు. రైల్వేస్టేషన్ విస్తరణ, మౌళిక సదుపాయాల కల్పనతో లాస్ట్ గెట్ బంద్ చేసినా, అండర్ బ్రిడ్జ్ బంద్ చేసినా... ప్రజలు తీవ్ర ట్రాఫిక్ సమస్యలు ఎదుర్కొంటారని ఆందోళన వ్యక్తం చేశారు. కనీసం ప్రాణాపాయ స్థితిల్లో ఉన్న వారు హాస్పిటల్ కు వెళ్లాలన్నా, అంబులెన్స్ లు వెళ్లాలన్నా పెద్ద సమస్యే అని అన్నారు. లాస్ట్ గేట్ దగ్గర ఓ పదినిమిషాలు గేట్ వేసి ఉంటేనే వందల వాహనాలు నిలిచిపోతాయని అన్నారు. ఈ విషయంలో కురవి రైల్వే గేటు తెరిస్తే కొంత ఉపశమనం ఉంటుందన్నారు. ఏది ఏమైనా మూడో రైల్వే లైను, స్టేషన్ విస్తరణ పనులు జరిగినన్ని రోజులూ మానుకోట ప్రజలు నరకాన్ని చవిచూస్తారని అన్నారు. ఈ విషయమై సంబంధిత అధికారులూ, కేంద్ర ప్రభుత్వం సత్వరమే ప్రత్యామ్నాయ మార్గాలు చూడాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ఈకార్యక్రమంలో ఎస్ ఎఫ్ ఐ జిల్లా నాయకులు సూర్య, బీసీ సంక్షేమ సంఘం జిల్లా కోఆర్డినేటర్ కమ్మగాని కృష్ణమూర్తి, కొండి సాయికిరణ్ నేత, అక్తర్, రమేష్, రుద్ర, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# క్రీడా ప్రాంగణంలో వైద్య సేవలు




**జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సాంబశివరావు**

వరంగల్ ప్రతినిధి డిసెంబర్20 మేజర్ న్యూస్(సూర్య)జిల్లా కలెక్టర్,జిల్లా మెజిస్ట్రేట్ వరంగల్ ఆదేశాల మేరకు డిస్ట్రిక్ట్ లెవెల్ చీఫ్ మినిస్టర్ కప్ 2024 ఓ సిటీ వరంగల్లో నిర్వహిస్తున్న సందర్భంగా ఆరోగ్యశాఖ అధికారి వరంగల్ డాక్టర్ బి సాంబశివరావు ఆధ్వర్యంలో వైద్య ఆరోగ్య శాఖ నుండి మెడికల్ క్యాంపు ఈనెల 17 నుండి 21 వరకు నిర్వహించడం జరుగుతున్నదని అన్నారు.వివిధ రకాల క్రీడల పోటీలో పాల్గొంటున్న విద్యార్థిని, విద్యార్థులకు నిర్వాహక సిబ్బందికి ఎలాంటి అత్యవసర ఆరోగ్య సమస్యలు ఉన్న ఈ శిబిరంలో వైద్యం నిర్వహించడం జరుగుతున్నదని తెలిపారు. శుక్రవారం శిబిరంలో వైద్యాధికారులు డాక్టర్ క్రాంతి, డాక్టర్ దివ్య,డిప్యూటీ డెమో అనిల్ కుమార్ ,ఆరోగ్య కార్యకర్త జ్యోతి,ఆశా కార్యకర్తలు స్వరూప,రజిత పాల్గొన్నారు.

## చదువుతో పాటు క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాలి
## సంగెం మండల బిసి సంఘం అధ్యక్షులు వేల్పుల అనిల్ యాదవ్
## -ముగిసిన చిన్నపాక సుశీలా-యాకయ్య-రాజు స్మారక క్రీడా పోటీలు





సంగెం, డిసెంబర్ 20 మేజర్ న్యూస్ సూర్య,విద్యార్థులు చదువుతో పాటు క్రీడలకు అంతే ప్రాధాన్యం ఇవ్వాలని బిసి సంక్షేమ సంఘం సంగెం మండల అధ్యక్షులు వేల్పుల అనిల్ యాదవ్ అన్నారు.శుక్రవారం మండలంలోని తిమ్మాపురం గ్రామంలో క్రీ.శే.చిన్నపాక సుశీల-యాకయ్య,చిన్నపాక రాజు స్మారకార్థం వారి కుటుంబసభ్యులు చిన్నపాక చంద్రకళ-రాములు ఏర్పాటు చేసిన బ్యాడ్మింటన్ షెటిల్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమం నిర్వహించడం జరిగింది.అనంతరం ఈ టోర్నమెంట్ లో విజేతలుగా నిలిచిన మొదటి బహుమతి వేల్పుల అఖిల్ యాదవ్-వర్కాల ప్రదీప్ టిమ్,రెండవ బహుమతి కోల్కనూరి రాజు-బాషబొయిన మణికంఠ టిమ్ ను పూలబొకే ఇచ్చి శాలువాలతో సన్మానం చేసి అభినందించారు.ఈ సందర్భంగా అనిల్ యాదవ్ మాట్లాడుతూ..ప్రతీ విద్యార్థి చదువుతో పాటు క్రీడలకు అంతే ప్రాధాన్యత ఇవ్వాలని అప్పుడే జీవితంలో మరింత ఉన్నత స్థితికి చేరుకోగలుగుతారని అన్నారు.అనంతరం ఈ కార్యక్రమం విజయవంతం కావడం కోసం కృషి చేసిన చిన్నపాక రాకేష్ ను అభినందించారు.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచులు గన్ను శారద-సంపత్,మాదినెని రాంరెడ్డి,మాజీ ఉపసర్పంచ్ దబ్బేట సారంగపాణి,బిసి నాయకులు దబ్బేట రాజు,నాయకులు,మహిళలు, యువకులు,తదితరులు పాల్గొన్నారు

## బాలికలు వయసుతో వచ్చే మార్పులతో పాటు అన్ని రంగాల్లో అభివృద్ధి సాదించాలి



వర్ధన్నపేట,20డిసెంబర్(మేజర్ న్యూస్ సూర్య)వర్ధన్నపేట,గీసుగొండ మండలాల స్నేహ సంఘాల లీడర్ల వరంగల్ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ భవనంలో జరిగిన శిక్షణ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా డిఆర్డిఓ కౌసల్యాదేవి పాల్గొని ప్రసంగించారు.కిశోర బాలికలకు వయసులో వచ్చే మార్పులతోపాటు సమాజంలో పురుషులకు సమానంగా అన్ని రంగాలలో అభివృద్ధి సాధించుటలో ఎదురయ్యే సమస్యలను ఎలా అధిగమించాలనే అంశాల పైన పలు సూచనలు చేశారు.ఈ శిక్షణ కార్యక్రమంలో అడిషనల్ డిఆర్డిఓ రేణుకా దేవితో పాటు గీసుగొండ, వర్ధన్నపేట మండలాల వివోఏలు,సెర్ప్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కొత్త డ్రాఫ్ట్ నోటిఫికేషన్ వద్దు - పాత మాస్టర్ ప్లాన్ 2041 ముద్దు





### -మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్

వరంగల్ ప్రతినిధి డిసెంబర్20 మేజర్ న్యూస్(సూర్య)వరంగల్ ఏనుమాముల మార్కెట్ వద్ద మాస్టర్ ప్లాన్ - 2041 ప్రకారం 200 అడుగుల రహదారిని మళ్ళీ మార్పు చేయడానికి ఇచ్చిన డ్రాఫ్ట్ నోటిఫికేషన్ వ్యతిరేకంగా శుక్రవారం మాజీ మేయర్,మాజీ శాసనసభ్యులు నన్నపునేని నరేందర్ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఈ నోటిఫికేషన్ కు వ్యతిరేకంగా ప్రభుత్వ కార్యదర్శి, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్,అర్బన్ డెవలప్మెంట్ డిపార్ట్మెంట్, తెలంగాణ హైదరాబాద్ వారికి మెయిల్ ద్వారా పిర్యాదు అందించారు.ఈ సందర్భంగా నరేందర్ మాట్లాడుతూ ఏనుమాముల మార్కెట్ ప్రజలకు అన్యాయం జరుగలని చూస్తున్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వం విధానాలను మార్చుకోకపోతే ప్రజలు తిరుగబడే రోజులు వస్తాయి అన్నారు.ఈ కాంగ్రెస్ ప్రభుత్వమే అనుమతులు ఇచ్చి,కొందరి స్థానిక నాయకత్వం వారి ఆస్తులకు ఇబ్బంది కాకుండా మళ్ళీ కొత్త పథకానికి తెర లేపారు అన్నారు.కొందరి స్థలాలను కాపాడుకోడానికే కొత్త జీవో లను సృష్టించి ప్రజలకు ఇబ్బంది జరుగలని చూస్తే ఊరుకోము అని ప్రభుత్వాన్ని నరేందర్ హెచ్చరించారు.ఇప్పటికైనా అధికార యంత్రంగం,రాష్ట్ర ప్రభుత్వం కండ్లు తెరిచి ప్రజలకు న్యాయం జరిగిలే చూడాలి. లేకపోతే రానున్న రోజుల్లో ఇంకా తీవ్రమైన పరిణామాలు ఎదురుకుంటారు అని నరేందర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో కార్పొరేటర్ దిడ్డి కుమారస్వామి, ఎల్లావుల లలిత కుమార్ యాదవ్,మాజీ మార్కెట్ చైర్మన్ టి. రమేష్ బాబు,మాజీ కార్పొరేటర్ కుందారపు రాజేందర్,ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగవైభవంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమం







### అయ్యప్ప స్వామి శరణంతో మారుమ్రోగిన రామాలయం

పర్వతగిరి.డిసెంబర్20(మేజర్ న్యూస్ సూర్య)పర్వతగిరి మండలంలో అనంతారం గ్రామంలో రామలింగేశ్వరాస్వామి దేవాలయం లో కమనీయం రమణీయంగా అంగరంగవైభవంగాకన్నుల పండువగా అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమాన్ని అనంతారం గ్రామానికి చెందిన స్వాముల ఆధ్వర్యంలో రాములవారి సన్నీధీలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో అయ్యప్పా.. స్వామి శరణం అయ్యప్పా అంటూ అయ్యప్ప స్వామి నామస్మరణతో పరిసరాలు మార్మోగాయి. ఈకార్యక్రమంలో భాగంగా అయ్యప్ప స్వామి కి నారికేళ. జల. పుష్పా. పంచామృత అభిషేకాలు నిర్వహించి కన్నె స్వామి తో పడి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో సంగీత కళాకారులతో అయ్యప్ప స్వామి భజన పాటలు,భక్తి గీతా పాటలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు అయ్యప్ప స్వామి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రమంత్రి అమిత్ షా వ్యాఖ్యల పట్ల నిరసన

### దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్

కేసముద్రం,డిసెంబర్ 20, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు వల్లందాసు రవి ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. కేంద్రమంత్రి అమిత్ షా పార్లమెంటు సాక్షిగా పార్లమెంటులో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను ఏక వచనంతో మాట్లాడుతూ వ్యంగ్యంగా మతం పులు ముతూ అవమానించి నందుకు ఆయన వెంటనే దేశ ప్రజలకు భేషరతుగా క్షమాపణ చెప్పి తక్షణమే మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ వేల్పుగొండ ఏలియా, ముఖ్య అతిథులు టీపీసీసీ మాజీ సభ్యులు గుగులోత్ దస్రు నాయక్ ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు ,బి ఆర్ ఎస్ పార్టీ మండల కార్యదర్శి కముటం శ్రీనివాస్, అంబేద్కర్ యువజన సంఘం టౌన్ ప్రెసిడెంట్ జలంపల్లి శ్రీనివాస్, తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం కేసముద్రం మండల గౌరవ అధ్యక్షులు పోలెపాక నాగరాజు, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కంటిపూడి అరుణకుమార్,మండల అధ్యక్షులు కొమ్ము నాగరాజు, ఎల్ హెచ్ పి ఎస్ నాయకులు భూక్య బిక్ష నాయక్, మండల ఉపాధ్యక్షులు గద్దల యాక స్వామి, కోశాధికారి మిట్టగడుపుల యాకయ్య, సీనియర్ నాయకులు సోమారపు మదార్, కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు రావుల మురళి,మార్కెట్ డైరెక్టర్లు



చిదురాల వసంతరావు, చింతకుంట్ల యాదగిరి, దండు శ్రీనివాస్, దామర కొండ ప్రవీణ్ ,మిట్ట గడుపుల జలంధర్, బి ఆర్ ఎస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు అన్నేపాక వెంకన్న, జయరాజ్ జల్లె ,మంద భాస్కర్, పందుల సారయ్య, ఇసంపల్లి మల్లయ్య, ముదిగిరి సాంబయ్య, కాట్రపల్లి మాజీ ఎంపీటీసీ గుగులోత్ సునీత దస్రూ నాయక్, బానోతు వెంకన్న, వేముల శ్రీనివాసరెడ్డి, బైరు వెంకన్న, కముటం స్వామి, వల్లందాస్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలు అర్హులందరికీ అదే విధంగా కృషి చేయాలి



### స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేయాలి

### - కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి

దేవరుప్పుల (పాలకుర్తి) డిసెంబర్ 20 (మేజర్ న్యూస్ సూర్య):కాంగ్రెస్ పార్టీ నాయకులు క్షేత్రస్థాయిలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా పని చేయాలని నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి తెలిపారు. శు క్రవారం పాలకుర్తి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో దేవరుప్పుల మండలంలోని కోలుకొండ, చౌడూర్ గ్రామాల నాయకులతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా పార్టీ నాయకులు కార్యకర్తలు యువజన నాయకులు సమన్వయంతో పనిచేయాలని దిశ నిర్దేశం చేశారు. ప్రభుత్వం పేదలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులందరికీ అందించే విధంగా కృషి చేయాలని అన్నారు. పార్టీ కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొనే విధంగా కార్యకర్తలను ప్రోత్సహించాలని, పార్టీ కోసం కష్టపడే కార్యకర్తలకు తగిన గుర్తింపు గౌరవం ఇవ్వాల్సిన బాధ్యత అందరి పైన ఉందని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడే వారికి తగిన గుర్తింపు ఉంటుందని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో అందరూ సమన్వయంతో పని చేసి పార్టీ అభివృద్ధి కోసం కృషి చేయాలనీ తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమాలను ప్రజలలోకి తీసుకొని వెళ్లి అందరికీ అవగాహన కల్పించాలని కోరారు. క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రణాళికలు రూపొందించుకొని పనిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ మండల పార్టీ అధ్యక్షులు నల్ల శ్రీరాములు జిల్లా నాయకులు తోటకూరి పాండుకృష్ణ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఇనుముల నాగరాజు మొలుగూరి రమేష్ దావెర అనిల్ ఆయా గ్రామాలు నాయకులు కార్యకర్తలు యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.